


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :196 గురువారం , నవంబర్ 06, 2025, పేజీలు -20 వెల :5/-


## ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఉప ఎన్నిక

- సర్వశక్తులు ఒడ్డుతున్న ప్రధాన పార్టీలు
- విజయం మాదే అంటున్న కాంగ్రెస్ పార్టీ
- సిట్టింగ్ సీటు కోసం బిఆర్ఎస్ పోరాటం
- పరువు నిలుపుకునేందుకు బీజేపీ ఆరాటం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ వైపు స్వల్పంగా ఓటర్ల మొగు

హైదరాబాద్, నవంబర్ 05, తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నిక ప్రధాన పార్టీల నుండి పోటీలో ఉన్న అభ్యర్థుల కంటే ప్రధాన రాజకీయ పార్టీలకే ఎక్కువ ప్రతిష్టాత్మకంగా మారింది. విద్యార్థులకు అర్థ సంవత్సరం పరీక్షల్లాగా రెండేళ్ల కాంగ్రెస్ ప్రజా పాలనపై ప్రజలు ఇచ్చే తీర్పు అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్షగానే మారిందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజల అంతరంగానికి ఈ ఉప ఎన్నిక శాంపిల్ గా నిలవనుంది. ఉప ఎన్నిక అంటేనే విపక్షాల కంటే అధికార పార్టీకి అన్ని విధాలుగా ఎంతో కొంత అడ్వాంటేజ్ అధికంగా ఉంటుంది. ఏ పార్టీ ప్రభుత్వంలో అధికారంలో ఉంటే ఆ పార్టీకి సకల సౌలభ్యాలు సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాన్ని జాతీయ రాజకీయాలతో ముడివేస్తూ తెలంగాణ రాష్ట్ర హస్తం పార్టీ బృందం ఈ ఉప ఎన్నిక ప్రాధాన్యతను అమాంతం పెంచేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తును మార్చేయగలదని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పేర్కొనడం గమనార్హం. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో భారత రాష్ట్ర సమితి శకం ముగుస్తుందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొనడం ఆయన కాంగ్రెస్ పార్టీ గెలుపు అవకాశాలు జూబ్లీహిల్స్ లో ఉన్నాయని, భారత రాష్ట్ర సమితికి బంగపాటు తప్పదని ఆయన చెప్పకనే చెబుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఉప ఎన్నిక ప్రచారంలో భాగమవుతున్నారు. ఎన్నికల ప్రచార పర్వాన్ని కోరెత్తిస్తున్నారు. గత పదేళ్ల పరిపాలనలో భారత రాష్ట్ర సమితి రాష్ట్రాన్ని దోచుకతిని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకు-మిగతా2లో



## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేసి, సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు చివరకు కాంగ్రెస్ పాలనలో అందడంతో ప్రజలు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. పేదవాడి ఆవలదుక్కిన ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇదే అంటూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల దాకా ప్రశంసల వెల్లువ కొనసాగుతోంది. ప్రజల అంచనాలను నిజం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇలాంటి పథకాలు మరిన్ని రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలు "ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం అంటూ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## కృష్ణ నగర్ లో మంత్రి పొన్నం ఎన్నికల ప్రచారం

- ♦నవీన్ యాదవ్ కు మద్దతుగా బైక్ ర్యాలీ..
- ♦కాంగ్రెస్ వచ్చాకే ప్రజలకు నూతన రేషన్ కార్డులు..
- ♦సన్నబియ్యం పంపిణితో పేదల కళ్ళలో సంతోషం..
- ♦అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రజాపాలన..



హైదరాబాద్, నవంబర్ 05, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. యూసఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి వాటర్, కృష్ణ నగర్ బి - బ్లాక్, యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఒక్కో ఓటరుతో ఆప్యాయంగా మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. -మిగతా2లో

## యూసఫ్ గూడలో మంత్రి సురేఖ ఇంటింటి ప్రచారం

- ●మహిళలు, వృద్దులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి..
- ●కాంగ్రెస్ ప్రజాపాలనతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం..
- ●నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లను కోరిన మంత్రి..

వివరాలు2లో





## ప్రచారంలో జోరుపెంచిన మంత్రి జూపల్లి



కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం
స్థానికుడు నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరిన మంత్రి

హైదరాబాద్, నవంబర్ 05, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గరపడుతుండడంతో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రచారంలో జోరు పెంచారు. బుధవారం సాయిబాబా నగర్, బోరబండలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి హస్తం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్..

### ముగ్గురు మావోయిస్టుల హతం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.



## డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

వివరాలు2లో

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన తెలంగాణ ఆర్టీసీ బస్సు




## గంజాయి బ్యాచ్ ఆగడాలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబొడ కాలనీలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది. పార్క్ చేసిన కార్ అద్దాలు ధ్వంసం చేసి హంగామా చేసింది. ఈ విషయమై ప్రశ్నించిన యజమానితో గంజాయి బ్యాచ్ దురుసుగా ప్రవర్తించింది. 'నాకు పగలగొట్టాలని అనిపించింది అందుకే పగలగొట్టాను' అంటూ దురుసుగా సమాధానం ఇచ్చిన ఆ బ్యాచ్. .అవసరమైతే కారు మొత్తం తగలబెడతాము2లో

## రేపు బీహార్ తొలి విడత పోలింగ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో -మిగతా2లో

## ఢిల్లీలో గాలి నాణ్యతకు తాము సాయం చేస్తాం

2

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రిన్సిపాల్

- ●ప్రభుత్వ పాఠశాలను కూడా వ్యాపార రంగంగా మార్చిన సారు...!
- ●సెల్ఫ్ సెంటర్ ఉందనే సారు వారి ధీమా...?
- ●స్పోర్ట్స్ నిధులు కూడా స్వాహా...!



విద్యార్థులతో పెయింటింగ్ వేయిస్తున్న దృశ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జగిత్యాల జిల్లా:

యధా ప్రిన్సిపాల్ తథా ఉపాధ్యాయులు.

జగిత్యాల జిల్లాలో వెల్గటూరు మండలంలోనీ కుమ్మరిపల్లి గ్రామంలో గల పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో విద్యాబుద్దులు నేర్పాల్సిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కలిసి పిల్లలను బాల కార్మికులుగా మార్చడం ,రెగ్యులర్ ఉపాధ్యాయులు చేయాల్సిన పనులను ఎచ్ పి టి లతో ,పొరుగు సేవల వారితో చేయించడం,అంతే కాకుండా టీసీలు,స్టడీ సరిఫికెట్లు,అడ్మిషన్ బుక్స్ రాయడం ,చెప్పిన పనులు చేయకపోతే జాబ్ నుండి తొలిగిస్తమనడం,జీతం ఇవ్వమని భయ భ్రాంతులకు గురిచేయడం గురువు అహంకారానికి ఒక మెట్టు. భవిష్యత్తును అంధకార మయం చేస్తు,విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అనడానికి ఈ వార్త ఒక నిదర్శనం.ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుండి విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తూ,చదువుకోవాల్సిన విద్యార్థులతో -మిగతా12లో

# ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఉప ఎన్నిక

**-మొదటిపేజీ తరువాయి:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని చక్కబెడుతూ అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని ధైర్యంగా ప్రజలకు వివరిస్తున్నారు. దీనిని బట్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీకి ఎంతలా ముఖ్యమైనదో స్పష్టం అవుతోంది. జూబ్లీహిల్స్ లో రెండుసార్లు ఓటమిపాలైన నవీన్ యాదవ్ కు ఈసారి ప్రజల్లో సానుభూతి కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిగా వల్లాల నవీన్ యాదవ్ ను ఎంపిక చేసి సరైన నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లోనే కాకుండా ప్రజల్లో కూడా విస్తృతంగా సానుకూల చర్చ వినిపిస్తోంది. స్థానికుడు, యువకుడు, అన్నివేళలా అండగా నిలిచి సేవలందించే నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడంతోనే కాంగ్రెస్ పార్టీ విజయానికి మార్గం సుగమం చేసినట్లయిందని జూబ్లీహిల్స్ ప్రజలు పేర్కొంటున్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలుస్తామని ఉత్సాహంలో ఉండగా మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా ఎంతో జాగ్రత్తగా అన్ని రకాల ఎన్నికల వ్యూహాలను పాటిస్తోంది. కంటోన్మెంటు మాదిరిగా జూబ్లీహిల్స్ స్థానం ను ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకు అనుగుణంగానే భారత రాష్ట్ర సమితి అభ్యర్థి స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ముందుగానే ప్రకటించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పనితీరు, ఆరు గ్యారంటీల అమలులో వ్యతిరేకతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటర్లను వారి వైపు తిప్పుకొని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఆయా బస్తీలలో గల ఆయా వర్గాల సమస్యలను ఫోకస్ చేస్తూ ప్రజల్లో మమేకం అవుతున్నారు. మైనారిటీలు, సినీరంగ కార్మికులు, బస్తీల ప్రజల మద్దతు పొందేందుకు సామ, దాన, భేద, దండోపాయ ఎత్తుగడులను వేస్తూ సర్వశక్తులు ఒడ్డుతున్నారు. సునీతకు లభించే సానుభూతితో పాటు భారత రాష్ట్ర సమితికి అనుకూలించే అంశాలను ఒక్కటి కూడా వదలకుండా గులాబి దళం ప్రయత్నిస్తుంది. ఇకపోతే రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా రామచంద్రరావు బాధ్యతలను చేపట్టిన తర్వాత ఆ పార్టీ పరంగా ఆయనకు ఈ ఎన్నిక పరీక్షగా మారింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ ఉన్నందున ఆయనకు కూడా తమ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించుకోవడం సవాల్ గా మారింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించక పోతే అసెంబ్లీలో మజ్లీస్ ఎమ్మెల్యేల సంఖ్య 8 కి పెరుగుతుందంటూ రామచంద్రరావు సరికొత్తగా ప్రచారాన్ని అందుకున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక బీజేపీ మజ్లిస్ మధ్య పోటీగా మారిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు వ్యాఖ్యానించడం చూస్తుంటే ప్రధాన రాజకీయ పార్టీలకు ఈ ఎన్నిక సవాల్గా మారిందని చెప్పవచ్చు.

**జూబ్లీహిల్స్ లో విజయం మనదే: కాంగ్రెస్ పార్టీ**

కంటోన్మెంట్ మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోను గెలుపుపై కాంగ్రెస్ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది. విజయం తమదేనని కాంగ్రెస్ పార్టీ డంకా భాజాయించి చెప్తుంది. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అటు పార్టీ పరంగా, ఇటు ప్రభుత్వ పరంగా జూబ్లీహిల్స్ స్థానాన్ని గెలిపించుకోవడం అత్యవసరంగా మారింది. జూబ్లీహిల్స్ స్థానిక యువ నాయకుడు వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా వారితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నేతలు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లు, సభలు, సమావేశాలు గ్రాండ్ సక్సెస్ అవుతున్నాయి. ప్రచారంలో పాల్గొన్న ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రసంగాలు ఆకట్టుకుంటున్నాయి. ఆలోచింపజేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి మార్గం సుగమం చేస్తున్నాయి. అత్యంత సంపన్నులు మొదలుకొని అట్టడుగు బీదల నిలయమైన జూబ్లీహిల్స్ లో 4 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. ఎంత ఎక్కువ పోలింగ్ జరిగితే ప్రజాస్వామ్యానికి అంత మంచిదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఈ ఉప ఎన్నికలో రెండున్నర లక్షలకు తగ్గకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. నవంబర్ 9 తో ఎన్నికల ప్రచార పర్వం ముగియనుంది. నవంబర్ 11న ఎన్నిక జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం నవంబర్ 14న వెలువలనుంది. అంతవరకు మనం వేచి చూడవలసిందే.

## కృష్ణ నగర్ లో మంత్రి పొన్నం ఎన్నికల ప్రచారం

**-మొదటిపేజీ తరువాయి:** అనంతరం యూసుఫ్ గూడా డివిజన్ లోని శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ ఆంజనేయులు యాదవ్ నివాసంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి భోజనం చేశారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న సన్న బియ్యం వస్తున్నాయా అని లబ్ధిదారులతో మాట్లాడారు. గతంలో రేషన్ ద్వారా వచ్చే బియ్యం తినలేకుండా ఉండేవని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం చాలా బాగున్నాయన్న ఇంటి యజమాని. తాము చాల సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నామని, ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు పంపిణీ చేసిందని సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇంటి యజమాని పిల్లి పద్మ. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ ఇళు నిర్మిస్తుందని, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. సన్న బియ్యం వడ్డించి భోజనానికి ఆహ్వానించిన పిల్లి పద్మ కు ధన్యవాదాలు తెలిపారు.

## యూసఫ్ గూడలో మంత్రి సురేఖ ఇంటింటి ప్రచారం

**-మొదటిపేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ గూడ వెంకటగిరిలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ, చిన్న పిల్లలతో సెల్ఫీలు దిగుతూ ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జీలు, వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ ఆగడాలు..

**-మొదటిపేజీ తరువాయి:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబొడ కాలనీలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది. పార్క్ చేసిన కార్ అద్దాలు ధ్వంసం చేసి హంగామా చేసింది. ఈ విషయమై ప్రశ్నించిన యజమానితో గంజాయి బ్యాచ్ దురుసుగా ప్రవర్తించింది. 'నాకు పగలగొట్టాలని అనిపించింది అందుకే పగలగొట్టాను' అంటూ దురుసుగా సమాధానం ఇచ్చిన ఆ బ్యాచ్.. అవసరమైతే కారు మొత్తం తగలబెడతాము అంటూ బెదిరింపులకు పాల్పడింది. అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతూ హల్‌చల్ చేసింది. దీంతో గంజాయి బ్యాచ్ ఆగడాలపై స్థానికులు పోలీసులకు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇచ్చారు. అయితే ఫిర్యాదు చేస్తేనే వస్తామని ఇన్స్‌పెక్టర్ క్యాస్ట్రో వింత సమాధానం ఇచ్చారు. దీంతో పోలీసుల తీరుపై ఎర్రబొడ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు నమోదు కాకుండా లీడర్లు సముదాయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాగా.. ఎర్రబొడలో బీరప్ప గుడి మెట్లపై కొందరు వ్యక్తులు మద్యం సేవించి బీర్ బాటిల్స్ అక్కడే పడేస్తున్న పరిస్థితి. ఈ విషయంపై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదంటూ స్థానికులు ఆరోపించారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించింది. గంజాయి బ్యాచ్ వెకిలి సైగలతో మహిళలు ఆవేదనకు గురైన పరిస్థితులు ఉన్నాయి. అయితే ఇప్పుడు తాజాగా గంజాయి బ్యాచ్ చేసిన ఆగడాలపై సమాచారం అందించినా కూడా ఇప్పటికీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోకపోవడంతో స్థానికులు ఫైర్ అవుతున్నారు.

# రేపు బీహార్ తొలి విడత పోలింగ్

**-మొదటిపేజీ తరువాయి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. కాగా మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దఫాలో పోలింగ్ జరగనుంది. రేపు 121 స్థానాలకు ఎన్నికలు రేపు 121 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.. 11న మిగిలిన స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. 14న వెల్లడించే ఫలితాలతో నేతల భవితవ్యం తేలనుంది. మరోవైపు ఎన్డీయే కూటమి, ఇండియా బ్లాక్ ల మధ్య ప్రధానంగా పోటీ జరగనుంది. ఇప్పటికే ఇరు కూటములు హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. ఎన్డేయే ప్రధాన భాగస్వామి జేడియే మరోసారి అధికారం చేపట్టాలని కసరత్తు చేస్తోంది. ఇండియా బ్లాక్ ప్రధాన భాగస్వామి ఆర్జేడీ కూడా వ్యూహాత్మంగా పావులు కదుపుతోంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

# ఢిల్లీలో గాలి నాణ్యతకు తాము సాయం చేస్తాం

**-మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయిన నేపథ్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించింది. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో చైనా గణనీయమైన విజయాలు సాధించిందని, ఈ విషయంలో భారత్‌కు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పొగమంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చైనా, గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. గాలి నాణ్యత ప్రమాణాలను నిర్దేశించి వాటిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు శిక్షలు కూడా అమలు చేసింది. ఫలితంగా గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో చైనా వేగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లింది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో కాలుష్య కారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు కొన్ని కర్మాగారాలను పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించింది. ఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుపడింది. ఢిల్లీతో సహా భారత్‌లోని నగరాల్లో కూడా చైనా తరహా కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన తెలంగాణ ఆర్టీసీ బస్సు

**-మొదటిపేజీ తరువాయి:** నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో తెలంగాణ ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న బస్సు అమ్రాబాద్ మండలంలోని అక్కమహాదేవి గుహలకు వెళ్లే మార్గం వద్ద అదుపు తప్పింది. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయమైన ప్రదేశంలో బస్సు కూరుకుపోయి రోడ్డుకు అడ్డంగా తిరిగింది. అయితే అందులోని ప్రయాణికులకు ఏ ఇబ్బంది కలగలేదు. రోడ్డుకు అడ్డంగా బస్సు ఉండిపోవడంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది. సుమారు గంట సేపు వాహనాలు నిలిచిపోయాయి. ఈగలపెంట ఎస్సై జయన్న, పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రయాణికుల సహాయంతో బస్సును రోడ్డుపైకి ఎక్కించారు.

## న్యాయం చేయాలని ... వృద్ధ దంపతుల ఆవేదన

-ఇంచార్జి కలెక్టర్ కు ప్రజావాణి లో పిర్యాదు

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 05, తెలంగాణ పత్రిక



ప్రజావాణిలో కదుగుల రుక్కమ్మ-మల్లయ్య అనే వృద్ధ దంపతులు ఇంచార్జీ కలెక్టర్ ను కలిసి, మేనల్లుళ్లపై పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో కదుగుల రుక్కమ్మ-మల్లయ్య చెల్లెలి కొడుకులు వృద్ధ దంపతులను పోషిస్తామని చెప్పి, నమ్మబలికి రాజరాజేశ్వర జలాశయం ప్రాజెక్టులో ముంపునకు గురై వారి ఇంటికి వచ్చిన రూ.7.50 లక్షల నష్టపరిహారాన్ని తీసుకున్నారు. కానీ ఇప్పుడు వారిని పోషించకుండా, ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మని కొడుతూ హింసిస్తున్నారని కదుగుల రుక్కమ్మ-మల్లయ్య అనే వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి నుండి మాకు నష్టపరిహారాన్ని ఇప్పించి, మేనల్లుళ్లపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

# డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

**-మొదటిపేజీ తరువాయి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే తెలంగాణలో మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో.ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి బ్రేక్ ఫెయిల్ అవడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భీమేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, నవంబర్, 5, తెలంగాణ పత్రిక.

ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం భీమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల తాకిడి భారీగా పెరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాక, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు రాజన్న దర్శనానికి తరలివచ్చారు. పవిత్ర కార్తీక మాసంలో, అందులోనూ పౌర్ణమి రోజు కావడంతో భక్తులు ముందుగా ఆలయ ఆవరణలోని ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున, భక్తులకు లఘు దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. అయినప్పటికీ, స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో ఓపికగా వేచి ఉన్నారు. భక్తులు రాజన్నతో పాటు ఆలయ సముదాయంలోని శ్రీ భీమేశ్వరాలయంలో కూడా ప్రత్యేక పూజలు,



అభిషేకాలు నిర్వహించారు. కొందరు భక్తులు కోడె మొక్కులు చెల్లించుకోగా, మరికొందరు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు కళ్యాణం వంటి మొక్కులను కూడా తీర్చుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# కార్తీక పౌర్ణమి వేడుకలతో భ్రమరాంబిక మల్లికార్జున ఆలయంలో జాతర వాతావరణం







-బీరంగూడలో భక్తుల రద్దీ

– ఆకాశ దీపం, పల్లకి ఊరేగింపుతో ఆలయ ప్రాంగణం కాంతుల మయంగా

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలతో నిండిపోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణ అంతా కార్తీక దీపాలతో కాంతుల మయమైంది. భక్తులు ఆవరణలో దీపాలను వెలిగించి, అర్చకులకు దీపదానం చేసి స్వామివారి కటాక్షం పొందాలని ప్రార్థించారు. దేవాలయ పరిసరాల్లో భక్తి గీతాలు, వేదఘోషాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ నేతృత్వంలో సమగ్ర ఏర్పాట్లు చేశారు. భక్తులకు మంచినీటి సదుపాయం, పార్కింగ్ సౌకర్యం, అన్నదాన కార్యక్రమం వంటి సేవలను సక్రమంగా నిర్వహించారు. స్వామివారి పల్లకి ఊరేగింపు, ఆకాశ దీపం కార్యక్రమాలతో వేడుకలు మరింత వైభవంగా జరుగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, మహిళలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ



కామారెడ్డి ,నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన నిజామాబాద్ జిల్లా బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ని సెక్రటేరియట్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న అదనపు గదుల కూల్చివేత పనులను పరిశీలించిన జడ్పిటిసి



కామారెడ్డి ,నవంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ ఉన్నత పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో 2 అదనపు గదులు ఇబ్బందికరంగా ఉండగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కూల్చివేత పనులను నిర్వహించారు. ఆయా పనులను జెడ్పిటిసి తిరుమల గౌడ్ పరిశీలించారు. డీఈఓ రాజుతో మాట్లాడి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జస్వంత్ రావు తన చొరవతో శిథిలావస్థలోనున్న అదనపు గదులను కూల్చివేయటం విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలి

-మండల గ్రంథాలయ పాఠకుల డిమాండ్

వాంకిడి, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):-






వాంకిడి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు సొంత భవనాలు కలిగి ఉన్నప్పటికీ, మండల గ్రంథాలయం మాత్రం ఇప్పటికీ భవనం లేకుండా కొనసాగుతోంది. ఈ పరిస్థితి పాఠకులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గతంలో బస్టాండ్ సమీపంలోని గ్రామపంచాయతీ భవనంలో నడిచిన గ్రంథాలయం, జాతీయ రహదారి విస్తరణ అనంతరం పద్మశాలి భవనంలో దశాబ్దకాలంగా కొనసాగింది. అయితే, ఆ భవనాన్ని పద్మశాలి సంఘం స్వాధీనం చేసుకోవడంతో గ్రంథాలయం ఇబ్బందుల్లో పడింది. ప్రస్తుతం పాత ఎంపీడీవో కార్యాలయంలోని రేకుల షెడ్డులో తాత్కాలికంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి పాఠకులు చదువుకుంటున్నారు. ఆ భవనం ఎప్పుడు కూలి పోతుందోనని భయంతో వారు చదువు కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయం ద్వారా ఇప్పటివరకు పలువురు పోటీ పరీక్షల్లో విజయాలు సాధించి ఉపాధ్యాయులు, పోలీసులు, దేశానికి సైనికులు, జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు పొందారు. గ్రంథాలయంలో ప్రస్తుతం రోజు సుమారు 20 మంది వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. గత 50 సంవత్సరాల లో ఎన్నో ప్రభుత్వాలు మారిన అధికారులు వచ్చిన, గ్రంథాలయాన్ని నిర్మించలేకపోయారని విమర్శించారు. ఆరు నెలల క్రితం మండల తహశీల్దార్ ఎంపీడీవో కార్యాలయం పక్కన గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నప్పటికీ, ఇంకా పనులు ప్రారంభం కాలేదని, భవన నిర్మాణం కాగితాల పైనే నిలిచిపోయిందని ఇంకా కార్య రూపం దాల్చ లేదని పాఠకులు వడ్లూరి విలాస్, ఉప్రే యోగదీప్, మాల్‌ఖడే యుగరత్న (గుడ్డు) తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా తహశీల్దార్ మరియు సంబంధిత అధికారులు స్పందించి, కేటాయించిన స్థలంలో వెంటనే గ్రంథాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని పాఠకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బస్తీ దవాఖానకు 4 అంబులెన్సుల ఏర్పాటు

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ మేరకు అమలు

సంగారెడ్డి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:





కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ లో బస్తీ దవాఖాన వద్ద అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం కోసం నాలుగు అంబులెన్సులను, అంబులెన్స్ టెక్నీషియన్‌లతో కలిపి అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. ఇటీవల కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇచ్చిన హామీ మేరకు ఈ అంబులెన్సులు ఏర్పాటు చేసినట్లు డీఎం అండ్ హెచ్ఓ వివరించారు. ఈ నాలుగు అంబులెన్సుల్లో రెండు పటాన్‌చెరువు ఏరియా ఆసుపత్రి నుండి పంపించగా, ఒకటి 108 అంబులెన్స్ కాగా, మరొకటి మెదక్ ఎంపీ రఘునందన్ విరాళంగా అందించినదని తెలిపారు.అంబులెన్సుల మానిటరింగ్ బాధ్యతలను బస్తీ దవాఖాన వైద్య అధికారి డాక్టర్ అర్చనా రెడ్డికి అప్పగించినట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన సందర్భాల్లో బస్తీ దవాఖాన నుండి సమీప ప్రాంతాల ప్రజలకు సమయానుకూల చికిత్స అందించేందుకు ఈ అంబులెన్సులు కీలకంగా సహాయపడతాయని తెలిపారు.

### కొల్లూరు 2BHK కాలనీలలో 10 చౌక ధరల దుకాణాల ప్రారంభం

కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో 4 అంబులెన్సుల ఏర్పాటుతో పాటు 10 చౌక ధరల దుకాణాలను మంగళవారం ఆర్‌డిఓ రాజేందర్, డీసీఎస్ఓ లక్ష్మీభవాని, డీఎం సివిల్ సప్లైస్ అంబాదాస్ రాజేశ్వర్లతో కలిసి ప్రారంభించారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీ ఫేస్-1లో రెండు చౌక ధరల దుకాణాలు, ఫేస్-2లో ఎనిమిది దుకాణాలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం సీఎస్‌సీ, డీసీఎస్ఓ, తహసీల్దార్ ఆర్‌సీపీయూ, డీసీ ఎన్ఎఫ్ఎస్ఏ, డీటీసీఎస్ తేజస్విని, హెడ్ ఆఫీస్ ఐటీ బృందం పాల్గొన్నారు.

## ముత్తంగి వద్ద అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

-తృటిలో ప్రాణాపాయం తప్పింది



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ముత్తంగి జాతీయ రహదారి-65పై బుధవారం ఉదయం ప్రమాదం తృటిలో తప్పింది. మేడ్చల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందున్న కార్లను తప్పించబోయి అదుపు కోల్పోయి డివైడర్ ఎక్కి కరెంట్ స్తంభానికి ఢీకొంది. మేడ్చల్ నుంచి బాలానగర్ మీదుగా ఇస్నాపూర్ వైపు వెళ్తున్న ఆ బస్సులో సుమారు 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే అదృష్టవశాత్తూ ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. డ్రైవర్ లక్ష్మయ్య, కండక్టర్ లక్ష్మయ్య ఉన్న ఆ బస్సుకు బ్రేక్ పనిచేయకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. సంఘటన స్థలానికి పటాన్‌చెరు పోలీసులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గత కొన్ని రోజులుగా ఆ బస్సులో సాంకేతిక లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతదే విజయం : పాతూరు గోపి



కూకట్‌పల్లి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు పాతూరు గోపి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంచార్జ్ గా ఉన్న ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుతో కలిసి పాతూరు గోపి ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాల ద్వారా మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాతూరు గోపి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేశారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయలతో జరిగిన అభివృద్ధిని చూసి మాగంటి సునీతకు మద్దతునిచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురికి గుంత గా మారిన నర్లింగలగూడెం మెయిన్ రోడ్డు

పాలకీడు తెలంగాణ పత్రిక నవంబర్ (05):



పాలకీడు మండలం నర్లింగల గూడెం నుంచి గుండెబోయిన గూడెం పోయే మెయిన్ రోడ్డు డ్రైనేజీ నీళ్లతో వర్షపు నీటితో గుంత మాయమైంది ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నారు చాలా రోజులవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆ ఊరి ప్రజలు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ కుమార్ యాదవ్ కు గెలిపించండి...

-కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి...

-డిసిసి ప్రధాన కార్యదర్శి,జూపల్లి మాజీ సర్పంచ్ పాలాది బాలరాజు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 05





హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కొరకు యూసుఫ్ గూడ లోని పలు కాలనీలలో కల్వవకుర్తి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలాది జూపల్లి మాజీ సర్పంచ్ బాలరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ కుమార్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కంటెస్టెండ్ కార్పొరేటర్ గంధం రాజు ప్రచారం



**కూకట్‌పల్లి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తామని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెండ్ కార్పొరేటర్ గంధం రాజు అన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ గెలుపు కోసం మధురానగర్, వెంగళరావునగర్ తదితర ప్రాంతాల్లో ఆయన కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ కు అఖండ విజయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ తోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యపడుతుందని గంధం రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, మేకల రమేష్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కు చెందిన పలువురు పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జయంతి



**వాంకిడి,నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):-**

మొదటి సిక్కు మత గురు గురునాయక్ 556వ జయంతి వేడుకలను బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. సిక్కు మతం స్థాపించి ప్రజలను ఏకం చేశారని, మనుషులందరూ సమానమని ప్రబోధించారని, అమాయక ప్రజలకు జ్ఞానం బోధించిన చైతన్య పరిచినారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. 1469 సంవత్సరంలో పాకిస్తాన్ లోని తల్వాండి గ్రామంలో జన్మించారని, ఈ రోజును సిక్కు మతంలో పవిత్రమైన పండుగ భావించి ప్రతి కార్తీక పౌర్ణమి రోజున ఘనంగా నిర్వహిస్తారని పేర్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,సమాజ అధ్యక్షులు శ్యాంరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే,నాయకులు ఖోబ్రగడె చంద్రమణి,జైపాల్ ,మహేష్, అన్నరావు,జాడే వెంకటి, ఖోబ్రగడె సురేష్, తిరుపతి, చునర్కర్ బాలు,కార్తీక్, సంతోష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు , ప్రజలకు ఇబ్బందులు

**ఇల్లంతకుంట నవంబర్ 5 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండల పరిధిలోని రోడ్లు అధ్వాన స్థితికి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై గుంతలు, పాడైన దారుల వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవలి బస్సు ప్రమాదాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రోడ్ల మరమ్మతులు, విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా సూచికలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అమర్ సూచించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ చూపాలని, యువతతో పాటు అన్ని సంఘాలు స్పందించాలని పిలుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం



**ఇల్లంతకుంట నవంబర్ 5 తెలంగాణ పత్రిక**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ఇల్లంతకుంట గ్రామంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వ్రతంలో దంపతులు, మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొని వ్రతం ఆచరించారు. అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ పంపిణీ చేశారు.

# ఈనెల 20న సూర్యాపేట జిల్లాకు సిపిఐ ప్రచార జాతర రాక

**-డిసెంబర్ 26న సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి**

**-సిపిఐ నేతలు బెజవాడ వెంకటేశ్వర్లు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**పాలకీడు తెలంగాణ పత్రిక నవంబర్ (05):**

ఈనెల 20వ తేదీన సిపిఐ ప్రచార జాత సూర్యాపేట జిల్లాకు రానున్నదని అలాగే డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో లక్షలాది మందితో జరుగనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు పాలక వీడు మండలంలోని ఈ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ...... భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసి 5,000 మంది నవ యువ కిశోరాల్లాంటి యువకుల ఆత్మ బలిదానంతో



నైజాంమోన్ని పారదోలి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర గల సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలకు ప్రతి ఊరి నుంచి కదలి రావాలని, భారతదేశంలో మొట్టమొదటిసారిగా సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన చరిత్ర ఉన్న కమ్యూనిస్టు పార్టీ... నందికొండ ప్రాజెక్టు సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి నందికొండ ప్రాజెక్టు సాధించి ఈనాడు లక్షలాది ఎకరాలు పంటలు పండుతానికి ప్రధాన కారణ0 సిపిఐ పార్టీ చేసిన పోరాట ఫలితమేనని అలాంటి సిపిఐ పార్టీ వార్షికోత్సవాలకు రాజకీయాలకు అతీతంగా అభ్యుద యవాదులు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులంతా చేయూత అందించి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు అలాగే ఈనెల 20వ తేదీన సిపిఐ శ తవ సంతాల బహిరంగ సభ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్లలో ప్రవేశించదున్నదని అట్టి జాతర జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తామని ఆ జాతకు సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ నాయకులు బాల నరసింహ నాయకత్వం వహిస్తారని వారు తెలియజేశారు సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య పాలకుడు మండల కార్యదర్శి ముల్క జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# కార్తీక పౌర్ణమి సందర్భంగా త్రివేణి సంఘంలో పోటెత్తిన భక్తులు

**తెలంగాణ దినపత్రిక. బోధన్ నవంబర్. 5.**

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లో రెంజల్ మండలానికీ అతి దగ్గరలో ఉన్న కందకుర్తి త్రివేణి సంగమంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు వేల సంఖ్యలో వచ్చి త్రివేణి సంఘములు స్నానాలు ఆచరించి శివుని పార్వతి యొక్క పూజలు అందుకుని భక్తులు స్నానాలు చేసి కొబ్బరికాయలు కొట్టడం మరియు దీపాలు వెలిగించడం మరియు కోరుకున్న



కోరికలు నెరవేరాలని హిందూ సంప్రదాయమైన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్నానాలు ఆచరించి పిల్లాపాపలతో శివునికి మరియు నందీశ్వరునికి మొక్కుకొని మళ్లీ కార్తిక మాసం వరకు మాకు అంతా మంచి జరగాలని భక్తులు వేడుకుంటున్నారు. బోధన్ మండలానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమం కు చుట్టుపక్కల మహారాష్ట్ర తెలంగాణ కు సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు ఉదయం కంటే మధ్యాహ్నం నుండి భక్తులు అధిక సంఖ్యలో పోటీ ఎత్తుతున్నారు.

# ప్రారంభమైన మైసిగండి మైసమ్మ బ్రహ్మోత్సవాలు...

**-శివాలయంలో భక్తుల సందడి...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 05**

రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం మైసిగండి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో నేటి నుండి ఈ నెల 10 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఆలయం లో అర్చకులు



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు.శివాలయం లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.కోనేరు లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు.శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి సందర్భంగా పంచాక్షరి స్మరణతో శైవాలయాలు మారుమోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసి దీపారధన చేస్తున్నారు. శివనామస్మరణ చేస్తూ 365 ఒత్తులను వెలిగిస్తు, శివపార్వతులకు అభిషేకాలు చేశారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల తాకిడి పెరిగింది.

# ముందుకు సాగని తాత్కాలిక మట్టి రోడ్డు పనులు

**-నత్త నడకన సాగుతున్న పనులపై స్థానికుల అసహనం**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే గంభీరావుపేట మున్సిపాలిటీగా అన్ని వసతులతో వెలుగొందింది కానీ నేడు రవాణా మార్గం సరిగ్గా లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు మారిన గంభీరావుపేట తలరాత మాత్రం మారడం లేదు గతంలో గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి కోసం 17 కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించడానికి భూమి పూజ చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో నూతనంగా



ఏర్పడ్డ రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడి 22 నెలలు గడిచిన పనులు ముందుకు సాగలేదు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది మళ్లీ తాత్కాలిక రోడ్డు వేయాలని పనులు ప్రారంభించగా అట్టిపనులు ముందుకు సాగపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పక్కన ఉన్న గ్రామానికి మూడు కిలోమీటర్లు వెళ్లవలసి ఉన్న 13 కిలోమీటర్ల దూరంతో తిరిగి వెళుతున్నామంటూ అసహన వ్యక్తం చేస్తున్నారు ఇప్పుడు నియోజకవర్గంలోనే అన్ని మండలాల కంటే గంభీరావుపేట మండలం వెనకబడి ఉండడానికి ప్రభుత్వాలు రాజకీయ నాయకులు ఇక్కడ సమస్యల మీద నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని వివిధ పనుల కోసం వచ్చి ఇతర గ్రామాల వారు నరకయాతన అనువిస్తున్నారు ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని తాత్కాలిక మట్టి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న జమ్మికుంట పోలీసులు

**-రహదారిపై పడిన ధాన్యం బస్తాలను తరలించడంలో సహాయం**

**- రైతులకు సహాయం చేయడానికి వెనకాడని ఎస్ఐ సతీష్..**

**హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

పోలీసులంటే సేవా పరులని ఒక పోలీస్ అధికారి నిరూపించారు. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్కు తరలిస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి



పట్టణంలోని ఫ్లైఓవర్ పైన బస్తాలు కింద పడిపోయాయి. రైతుకు ఏం చేయాలో తోయని సతమతంలో ఉండిపోయాడు ఈ సమాచారం తెలుసుకున్న జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సతీష్ రైతు బాధ చూడలేక వెంటనే ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ ఇద్దరు కలిసి బస్తాలను తిరిగి ట్రాక్టర్లో ఎత్తడానికి శ్రమించారు. ప్రజలకు ఆపద సమయంలో చేదోడు వాదోడుగా నిలిచిన ఈ పోలీస్ అధికారుల చర్య పట్ల అక్కడి ప్రజలు స్థానికులు ప్రశంసలు చూపించారు.

# నాగపెల్లి లక్ష్మి నరసింహా స్వామి గిరి ప్రదక్షణ

**-కార్తీక పౌర్ణమి సందర్భంగా అధిక భక్తులు పాల్గొన్నారు**

**-చైర్మన్ నైనాల అజయ్**

**వెల్గటూర్ నవంబర్ 05( తెలంగాణ పత్రిక )**

వెల్గటూర్ మండలం కిషనరావుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో పౌర్ణమి పురస్కరించుకొని స్వామి వారి గిరి ప్రదక్షిణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రత్యేక



పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమం వెల్గటూర్ కి చెందిన సుద్దాల శ్రీనివాస్ -సరోజిని దేవి కూతురు చక్రిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ నైనాల అజయ్,తరాళ్ల శివ కుమార్, సురేష్, వెంకటేష్,బాలసాని రవి,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్



# వచ్చే మూడు దశాబ్దాలూ వెక్టర్ డేటాబేస్‌లదే

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో మాజీ ప్రొఫెసర్ సి. రాఘవేంద్రరావు**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక**

వచ్చే మూడు దశాబ్దాలు వెక్టర్ డేటాబేస్‌ల ఆధిపత్యం వహిస్తాయని, అభివృద్ధి చెందుతున్న డేటా ప్రపంచంలో గణితంపై పట్టు సాధించడం అత్యంత అవసరమని హైదరాబాదు విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ సి. రాఘవేంద్రరావు సూచించారు. గీతం (GITAM) స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో "వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో డేటా సైన్స్ పాత్ర" అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. సైన్స్ సారాంశం, గణిత పాత్ర, డేటా ఆధారిత నిర్ణయాల అవసరంపై విద్యార్థులతో చర్చించిన ప్రొఫెసర్ రావు, "అవసరం ఆవిష్కరణకు



తల్లి" అంటూ ట్రాఫిక్ అంచనాలు, మౌలిక సదుపాయాల ప్రణాళిక, నిర్ణయం తీసుకోవడం వంటి సంక్లిష్ట సవాళ్లను గణిత మోడలింగ్, డేటా సైన్స్ ఎలా పరిష్కరించగలవో వివరించారు. శాస్త్రీయ నమూనాల పరిణామం, అంతరశాఖ నైపుణ్యాల ప్రాముఖ్యత, డేటా విశ్లేషణలో గణిత కఠినత అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఓపెన్ మైండెడ్‌నెస్, మోడలింగ్, కమ్యూనికేషన్, విజువలైజేషన్, ఆప్టిమైజేషన్ వంటి నైపుణ్యాలు డేటా శాస్త్రవేత్తలకు కీలకమని చెప్పారు. రాబోయే కాలంలో పరిశోధన ఫలితాలలో ధ్రువీకరణ, స్థిరత్వం అత్యంత ప్రాముఖ్యమని పేర్కొంటూ, "వచ్చే మూడు దశాబ్దాలూ వెక్టర్ డేటాబేస్‌లదే" అని ఆయన పునరుద్ఘాటించారు. ఎం.ఎస్సీ డేటా సైన్స్ విద్యార్థులు చిన్న పరిశోధన ప్రాజెక్టులు చేపట్టి, ఆవిష్కరణ-వ్యవస్థాపకతకు అవకాశం ఉన్న రంగాలను గుర్తించేందుకు భారత విజన్ డాక్యుమెంట్-2047ను అధ్యయనం చేయాలని సూచించారు. తొలుత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి అతిథిని స్వాగతించగా, ప్రొఫెసర్ బీ.ఎం. నాయుడు, డాక్టర్ జాదవ్ గణేష్ ప్రొఫెసర్ రాఘవేంద్రరావును సత్కరించారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీలో పాంప్లెంట్ల కల్తీ

**-మత్స్యకారులకు తీవ్ర నష్టం!**

**దోర్నకల్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)**

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం జయ్యారం పెద్ద చెరువులో ఈరోజు (మంగళవారం) ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాంప్లెంట్లు (అనధికార రకం చేపలు) చొరబడ్డాయనే విషయం వెలుగులోకి వచ్చింది. నిబంధనల ప్రకారం పాంప్లెంట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులలో విడుదల చేయరాదు. కానీ ఈసారి పంపిణీ చేసిన చేప పిల్లలలో పాంప్లెంట్లు ఉండటం వల్ల మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపల పెంపకంలో పాంప్లెంట్లు ప్రమాదకరమైనవి. సాధారణ చేపలు గుడ్ల ద్వారా పిల్లలను ఉత్పత్తి చేస్తే, పాంప్లెంట్లు నేరుగా నోటి ద్వారా చేప పిల్లలను విడుదల చేస్తాయి. దీని ఫలితంగా చెరువుల్లో విపరీతంగా పాంప్లెంట్లు పెరిగి ఇతర చేపల ఉత్పత్తిని దెబ్బతీస్తాయి. జయ్యారం చెరువులో విడుదల చేసిన ఉచిత చేప పిల్లల్లో పెద్ద సైజు పాంప్లెంట్లను మాత్రమే వడపోసి తీసినా, చిన్న సైజు పాంప్లెంట్లు ఎక్కువగా మిగిలిపోయి చెరువులో కలిసిపోయాయి. దీని వల్ల అసలు చేపల ఉత్పత్తి గణనీయంగా పడిపోవచ్చని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అసలుగా జయ్యారం చెరువులో 4,60,000 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉండగా కేవలం 1,70,000 మాత్రమే వచ్చినట్లు సమాచారం. ఇంకా 2,90,000 చేప పిల్లలు విడుదల కావాల్సి ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి.





**మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం:**

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం జయ్యారం పెద్ద చెరువులో జిల్లా ఇన్‌చార్జి మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, జయ్యారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లుతో కలిసి చేప పిల్లలను విడుదల చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.120 కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుండగా, మహబూబాబాద్ జిల్లాలోని 1,229 చెరువుల్లో 4.20 కోట్ల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీని వలన 15,437 మంది సభ్యులు ప్రత్యక్షంగా, అలాగే మరో 20 వేల కుటుంబాలు పరోక్షంగా లాభం పొందుతాయని చెప్పారు. మత్స్యశాఖకు తొలిసారిగా మత్స్యకారుల వర్గానికి చెందిన శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని మంత్రి చేయడం ద్వారా చేపల అభివృద్ధి దిశగా ప్రభుత్వం పటిష్టంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించగా, ఈసారి మంత్రి శ్రీహరి రూ.120 కోట్ల నిధులను కేటాయించారని అన్నారు.

**మత్స్యకారులకు సూచనలు:**

చేప పిల్లలు చెరువులకు చేరినప్పుడు తప్పనిసరిగా కిలో చొప్పున లెక్కించి చెరువులో విడుదల చేయాలని, కిలోకు 250-300 చేప పిల్లలు మాత్రమే ఉండాలని సూచించారు. ఈ సంఖ్య కంటే ఎక్కువగా ఉన్న ప్యాకెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయకూడదని హెచ్చరించారు. సిబ్బంది చెప్పే మాటలకు మొహమాటపడకుండా ప్రతి కవర్‌ను తెరిచి లెక్కపెట్టి తీసుకోవాలి, స్కేల్‌తో కొలత వేయాలి అని శ్రీనివాస్ ముదిరాజ్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు ముదిరాజ్, సాంస్కృతిక విభాగం కన్వీనర్ పిడుగు వెంకన్న ముదిరాజ్, మాజీ సర్పంచ్ దుస్స నరసయ్య ముదిరాజ్, యువజన విభాగం నాయకులు సురబోయిన రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా నందారం కుటుంబం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మరియు నందారం కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా ఈ కుటుంబం కార్తీక పౌర్ణమి నాడు మహా అన్నదానాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ వస్తోంది. ఈ ఏడాది కూడా మధ్యాహ్నం నుండి రాత్రివరకు సుమారు 10 నుంచి 15 వేలమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ, "కార్తీక మాసంలో



పౌర్ణమి రోజున మహా అన్నదానం నిర్వహించడం మా కుటుంబానికి ఆనందదాయకమైన సంప్రదాయం. ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తులందరికీ అన్నప్రసాదం అందేలా ఏర్పాట్లు చేశాం" అని తెలిపారు. తదుపరి ఆలయ చైర్మన్



సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో మేళాలు, తాళాల మధ్య భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి నందారం కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ప్రసాదం నివేదించారు. ఈ కార్యక్రమంలో నందరం కుటుంబ సభ్యులు రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎన్ ఎన్ జి యువసేన సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు

**-కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం లో ప్రత్యేక పూజలు**

**హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఇల్లందకుంట సత్రంలో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రత్యేక పూజలు 27 జంటలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం నందు శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు వైభవంగా జరిగాయి. లోక కల్యాణం, ప్రజల శ్రేయస్సు కాంక్షిస్తూ భక్తులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో సత్యనారాయణ వ్రతం ఆచరించడం వలన అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని విశ్వాసం.ఈ నేపథ్యంలో సామూహిక వ్రతాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సంస్థను అధ్యక్షులు కాసం నాగరాజు, సభ్యులు గుండా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సుద్దాల శ్రీనివాస్,కండెం వేణు, చీరాల శ్రీనివాస్, గుడివాడ సతీష్, మాడిశెట్టి రాంబాబు, కొమురవెల్లి శివకుమార్, తమ్మిశెట్టి సామమూర్తి, గౌరిశెట్టి రామమూర్తి, గంగిశెట్టి శ్రీనివాస్, గంగిశెట్టి రవీందర్, ప్రభాకర్,



చందా మహేందర్, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాకాసిపేట్ లో ఉన్న ఫ్లాట్( ఇంటి స్థలము) విక్రియడానికి అడ్డుపడుతున్న ప్రభుత్వ ఉద్యోగి

**తెలంగాణ దినపత్రిక నవంబర్ 5.**

బోధన్ పట్టణంలోని రాకసి పేట్ 6 వ వార్డ్ లోని తన తండ్రి ఎంఐఎం ఫౌండర్ అలిబిన్ అబ్దుల్లా కుమారుడైన అమీర్ బినాలి ఆలీ స్థానిక వార్డులోని రాకసి పేట్ నందు ప్లాట్ నెంబర్ 534/A1 నంబర్ గల 2025 సంవత్సరంలో గణపతి నుండి కొనుగోలు చేశారు. ఈ ఫ్లాట్ కి రిజిస్ట్రేషన్ దస్తవేజుతో పాటు మున్సిపాలిటీ ఎల్ ఆర్ ఉన్నది. ఈ ప్లాట్ దారుడు తన ఆస్తిని విక్రియడానికి ప్రకటించినందున పలు





వినియోగ దారులు తన ప్లాట్ కొనడానికి వచ్చే వినియోదారులకు ఒక ముస్లిం అయినటువంటి ప్రభుత్వ ఉద్యోగి అయిన ఉపాధ్యాయుడు అడ్డుపడుతూ ప్లాట్ల సంబంధించిన రియల్ ఎస్టేట్ మాఫియాను ఏర్పరచుకొని అమర్ బిన్ అలీ కి పలు సమస్యలు కొని తెచ్చి పెడుతున్నారు. తన ప్లాటు వినియోదారులకు ఏదో ఒక ఆటంకాలు చెప్తూ తన ప్లాటు అమ్ముకొని ఇవ్వకుండా ఈ రియల్ ఎస్టేట్ మాఫియా అడ్డుపడుతున్నాడని అమీర్ బినాలి ఆలీ తన ఆవేదన తెలియజేశారు. నా ప్లాట్ విషయం నందు ప్రభుత్వ ఉద్యోగి అయినా ఉపాధ్యాయుడు నీ అడ్డుకతను అధిగమించడానికి బోధన్ సబ్ కలెక్టర్ గారిని మున్సిపల్ కమిషనర్ కు తెలియపరుస్తానని అమీర్ బినాలి ఆలీ అన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల

**-ప్రిన్సిపల్ ఫాతిమా బేగం**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,05 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ ఫాతిమా బేగం తెలిపారు. నైట్ వాచ్ 1, హెడ్ కుక్ 2 ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని స్థానికంగా నివాసం ఉండి పదవ తరగతి పాసై 18 నుండి 45 సంవత్సరాల వయసు గల వారికి





అవకాశం ఉందని. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 8వ తేదీ లోపు కేజీబీవీ లో దరఖాస్తు చేసుకోవాలనిప్రిన్సిపల్ సూచించారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



**గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)**

గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకాల శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. గుండాల మండలంలోని తుర్కలశాపురం, వంగాల గ్రామాల్లో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 496 పశువులకు టీకాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు,గోపాల మిత్రుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి గోవింద్, గోపాల మిత్రలు కిష్టయ్య, శ్రీను, శేఖర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో షేక్పేట డివిజన్ ముఖ్య నాయకులతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ .బాకీ కార్డు. పేరుతో ప్రజల్లోకి వెళ్తుందని వారికి బుద్ధి





చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. లేనిపోని మాటలు చెప్పి గద్దెక్కినటువంటి సీఎం రేవంత్ రెడ్డిని తొందరలోనే తీసేయాలని బి ఆర్ ఎస్ మళ్లీ ప్రభుత్వం ప్రజల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఓటర్లందరూ 90 శాతం మంది కెసిఆర్ వైపు నిలుస్తున్నారని ఆయన పిలుపునిచ్చారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన వితరణ కార్యక్రమం

నేరేడుచర్ల: నవంబర్ 5 తెలంగాణ పత్రిక





హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి సంధ్య శివ చరణ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ది. 5/11/2025 బుధవారం అయ్యప్ప స్వామి అలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, సంధ్య, కుమారుడు శివచరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్న పల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు, దొంతిరెడ్డివెంకటరమణారెడ్డి,కిషోర్,ఎడవెల్లిసత్యనారాయణరెడ్డి, యారవ సురేష్, గుంజ సురేష్, తిరుపతిరావు, మచ్చ శ్రీనివాస్, సుఖేందర్, సుదీర్, రాముగౌడ్, రవి, హరి, నాగయ్య,భరత్ ఈ కార్యక్రమం లో కొణతం చిన్న వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, వీరారెడ్డి, పోనుగోటి శ్రీనివాసరావు, కర్రీ సూర్యనారాయణ రెడ్డి, భరత్ గౌడ్, రాంబాబు, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



కామారెడ్డి టౌన్, నవంబర్ 05 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి అమ్మాయి ఆత్మహత్య యత్నం

-బాద్యులను శిక్షించాలి - తుడుం దెబ్బ డిమాండ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో, 10 వ తరగతి చదుకుంటున్న గిరిజన అమ్మాయి గత నెల అక్టోబర్ 31వ, తారీఖున ఆత్మహత్యయత్నానికి పాల్పడిన అమ్మాయిని, గుట్టు చప్పుడు కాకుండా కనీసం అమ్మాయి తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇవ్వకుండా , మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పటల్ వరంగల్ లో చేర్పించారు. ప్రస్తుతం ఆ అమ్మాయి చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతూ.. చికిత్స పొందుతుంది. ప్రధాన ఉపాధ్యాయురాలు పరివేక్షణ నిర్లక్ష్యం వల్లనే అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందని, వెంటనే ఐ టి డి ఏ. ఏటూరు నాగారం పిఓ. తక్షణమే స్పందించి, విచారణ జరిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి - కొత్తగూడ, గంగారం మండలాల తుడుం దెబ్బ అధ్యక్షులు పూణేం సందీప్, పెనక వెంకన్న, ఇరుప రవి లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా తుడుందెబ్బ అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు పూనేం సందీప్, పెనక వెంకన్న, ఇర్ప రవి లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 5



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా ఈ రోజు బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి నవీన్ యాదవ్ ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరావుపేట బ్రహ్మసూత్ర శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

-పలు గ్రామాలలో భక్తులతో పోటెత్తిన ఆలయాలు

-ఇంటింటా తులసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో బుధవారం రోజున తెల్లవారుజాము నుంచే ఇంటింటా తులసమ్మ తల్లికి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మండల కేంద్రంలోని బ్రహ్మసూత్ర శివాలయంలో భక్తులు కుటుంబ సమేతంగా తరలి వెళ్లి శివ దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ ఆవరణ అంతా కార్తీక దీపాలతో కాంతుల మయమైంది. భక్తులు ఆవరణలో దీపాలను వెలిగించి, అర్చకులకు దీపదానం చేసి స్వామివారి కటాక్షం పొందాలని ప్రార్థించారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో దేవాలయ వద్ద భక్తి గీతాలు, వేదఘోషాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది మహిళలు ,భక్తులు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.

## మహానేత కె.ఎం.పాండు కి ఘన నివాళి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 5:





కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత మహానేత కె.ఎం.పాండు 7వ వర్ధంతి సందర్భంగా చింతల్ ప్రధాన రహదారిలోని కె.ఎం.పాండు మార్గ్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.ఎం.పాండు తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ బాపూ కె.ఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ-కుత్బుల్లాపూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజా నాయకుడు కె.ఎం.పాండు అని ఆయన ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే చిరస్మరణీయ నేతగా మారారని అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న పాండు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ అయిన జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలు విద్యావంతులు కావాలనే ధ్యేయంతో నిరుపేదల విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన పాండు స్ఫూర్తితోనే కుత్బుల్లాపూర్ లో వొకేషనల్ కాలేజీ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. నేటి కుత్బుల్లాపూర్ లోని అనేక మంది నాయకులు పాండు స్థాపించిన పాఠశాలలోనే విద్యనభ్యసించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్య కర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగిస్తాం

-కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి

నేరేడుచర్ల: నవంబర్ 5 తెలంగాణ పత్రిక



భూమి,భుక్తి, పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండాలు బట్టి అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో అలుపెరుగని పోరాటాలను ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కొనసాగిస్తామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. ఈ రోజు నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎర్ర జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో సమసమాజ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భుక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు అన్నారు.ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని, కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ముఖ్యంగా రైతు,కార్మిక,యువజన సమస్యలు పరిష్కారం కాలేదని, పేదరికం దేశంలో తాండవిస్తుందని,ధరలు పెరుగుతున్నాయని,నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు.విద్య, వైద్యం, సాగురంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా దేశంలో మతకలహాలను దురాహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడు కుంటున్నారని, ఆ ఫలితంగా దేశము అభివృద్ధి కుంటుపడుతుందని, దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ యువకులు నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు పోరాడుతూ ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కర్ణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పావని, లక్ష్మీ, శ్యామల, రేష్మ, విజయ్, రజాక్, బాబా,నాగేంద్ర, ఆనంద్, సైదులు, సుమలత,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకామ్రనాథ స్వామి నవగ్రహ పునఃప్రతిష్టాపన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 5:





భక్తి, భవ్యత, ఆధ్యాత్మిక శోభల నడుమ మాణిక్యనగర్‌లోని శ్రీ కామాక్షి సమేత ఏకామ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో నవగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రుత్వికులు మహా పూర్ణకుంభముతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ "ఏకామ్రనాథ స్వామి అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం విఘ్నాలు తొలగించి శాంతి, సుఖసంపదలను అందిస్తుంది," అన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్యనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, ఖలీల్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జయేందర్ రెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, సలహాదారులు రామేశ్వర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నారాయణ రెడ్డి, బీమప్ప, దామోదర్ రెడ్డి, కాలనీ సీనియర్లు కె.బి.ఆర్. ప్రసాద్, డి.పోచయ్య, గోపాల్ రెడ్డి, రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మధు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, చింతల్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కాలనీ వాసులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి దీపాలతో కాంతులు విరజిమ్మిన శైవ, వైష్ణవ క్షేత్రాలు..

-వీణవంక శైవ,వైష్ణవ క్షేత్రాలలో కొనసాగిన భక్తుల రద్దీ..
-ఉసిరి దీపం ఉత్సవానికి ఉత్సాహంగా కదిలిన మహిళ భక్తులు..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 5( తెలంగాణ పత్రిక ).






వీణవంక మండల పరిధిలోని గ్రామ గ్రామాన బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన ఊరూరా ఉసిరికాంతులతో, ప్రతి ఇంటిలో ఉసిరి దీపాలు వెలిగిస్తూ, భక్తులు పౌర్ణమి వేడుకలను ఉదయం కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నారు. హిందూ భక్తులు దగ్గర్లో ప్రవహిస్తున్న నదులలో, వాగులలో ఉదయపూర్వమే స్నానమాచరించి, కుటుంబ సమేతంగా, నూతన వస్త్రాలు ధరించి శివాలయాల్లో శివుడికి పాలాభిషేకం,జలాభిషేకం చేశారు. అనంతరం వైష్ణవాలయాలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన అనంతరం దేవాలయంలో ఉన్నటువంటి ధ్వజం వద్ద, ఉసిరి వృక్షం వద్ద కార్తీకదీపం వెలిగించి శివ, వైష్ణవ మూర్తుల అనుగ్రహన్ని పొందారు. పురాతన శైవ క్షేత్రంగా ప్రస్తిగాంచిన వీణవంక శివాలయంలో భక్తులకు కార్తీక మాస పౌర్ణమి పర్వదినాన ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులు ఉదయం నాలుగు గంటల నుండి క్యూలైన్ ద్వారా శివుడికి అభిషేకం, అర్చన ప్రత్యేక పూజలు చేసి, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే అతి ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన వైష్ణవ దేవాలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం అర్చనలతో పాటుగా, భక్తులు ప్రత్యేక పూజలు జరిపి, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న ధ్వజస్తంభానికి, ఉసిరి వృక్షానికి ఉసిరి దీపాన్ని సమర్పించి, నైవేద్యాన్ని నివేదించి మహిళా భక్తులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

## గౌడ సంఘాభివృద్ధికి కృషి చేస్తా

– జిల్లా అధ్యక్షులు చేవూరి కనుక గౌడ్



ముధోల్:05నవంబర్(తెలంగాణ పత్రిక)

గౌడ కులస్తుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చేవూరి కనక గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ గౌడ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటీవలే నూతనంగా జిల్లా అధ్యక్షులుగా చేవూరి కనుక గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులుగా ముష్కం అశోక్ గౌడ్, రాష్ట్ర కోశాధికారిగా గర్గుల మురళి గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల అంజి గౌడ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... గౌడ సంఘం పై గ్రామ అభివృద్ధి కమిటీలు చేస్తున్న ఆగడాలు.. తదితర సమస్యల పైన పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, ముష్కం వెంకటేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఆకుల సాయి గౌడ్, రవికిరణ్ గౌడ్, సత్య గౌడ్, దత్తాత్రేయ గౌడ్ తో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కడవెండిలో నల్ల నరసింహులుకు ఘన నివాళి

-సిపిఐ ఆధ్వర్యంలో 32వ వర్ధంతి

దేవరుప్పుల, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కడవెండి గ్రామానికి చెందిన నల్ల నరసింహులు 32వ వర్ధంతిని మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన కడవెండిలో నరసింహులు స్మారక స్తూపం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య కామ్రేడ్ నల్ల నర్సింహులు స్మారక స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటంలో నరసింహులు రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన ధీరుడు అని కొనియాడారు. దేశ్ ముక్ గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు బెజ్జగం ఎల్లయ్య, బిట్ల రామచొక్కం, పడమటింటి కుమార్, జీడి నవీన్, బిక్షపతి, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పట్టణంలో వైన్ షాపులు - బెల్ట్ షాపులు తొలగించాలని భాజపా డిమాండ్

తల్లాడ, (తెలంగాణ పత్రిక) నవంబర్5





ఈరోజు భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో వైరా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద వినతిపత్రం సమర్పణ జరిగింది తల్లాడ సెంటర్ నుండి మల్లారం వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో రెండు పాఠశాలలు, ఒక కళాశాల, ఒక అటవీ శాఖ కార్యాలయం, ఒక కంటి ఆసుపత్రి, ఒక విద్యుత్ కార్యాలయం మరియు అనేక నివాస గృహాలు ఉన్నాయి. ఈ రహదారి రోజూ వందలాది మంది ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగించే అత్యంత రద్దీ ప్రాంతం. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ వైన్ షాప్ మరియు దానికి అనుబంధంగా పనిచేస్తున్న 7 నుండి 8 బెల్ట్ షాపులు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తాగుబోతులు ప్రతిరోజూ ఆ ప్రాంతంలో తాగి సంచరిస్తూ మహిళలకు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పిల్లలు ఈ వైన్ షాపులను ల్యాండ్‌మార్క్‌లుగా చూపిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడడం, తాము కూడా ఆ డ్రింక్ కావాలని అడగడం వంటి ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని తల్లిదండ్రులు బాధ వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు గారు, కిరణ్ గౌడ్ గారు కలిసి వైరా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి, హౌస్ ఆఫీసర్ ని కలసి ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపు మరియు దానికి అనుబంధ బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై హౌస్ ఆఫీసర్ స్పందిస్తూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇట్లు, భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆపతి వెంకట రామారావు, భాజపా నాయకుడు కిరణ్ గౌడ్, భాజపా నాయకుడు

## రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి - నల్లమోతు మోహన్ రావు ..

తల్లాడ, (తెలంగాణ పత్రిక) నవంబర్5



తల్లాడ మండల కేంద్రంలో స్థానిక వాసవి ఫంక్షన్ హాల్ లో నవంబర్ ఆరో తేదీ గురువారం నాడు తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఉదయం 10 గంటలకు జరుగుతుంది ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు పాల్గొనచున్నారు ఈ మహాసభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వ్యవసాయం నేటి పరిస్థితులు సుదీర్ఘ చర్చ భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకోవడం జరుగుతుంది కావున మండలంలోని రైతు సోదరులు వ్యవసాయరంగ నిపుణులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు సలహాలు ఈ మహాసభకు అందించి జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు

## మంచుతో ప్రత్యేక శివలింగం

మోత్కూరు, తెలంగాణ పత్రిక ప్రతినిధి :



కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు కిటకిటలాడుతున్నాయి.. తెల్లవారుజాము నుండే శివాలయాల్లో భక్తులు బారులు తీరారు..కార్తీక పౌర్ణమి సందర్భంగా మంచు తో ఓ ప్రత్యేకశివ లింగాన్ని తయారు చేసి తన భక్తిని చాటుకుంది .యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ భక్తిని చాటుకుందిమున్సిపాలిటీ కి చెందిన పంగ ఉత్కళ అనే చిన్నారి మంచు తో శివ లింగాన్ని తయారు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేసింది.ఈ సందర్భంగా చిన్నారి తయారు చేసిన మంచు శివలింగం చూపరులను ఆకట్టుకుంటుంది.

## మాజీ ఎమ్మెల్యే చందర్రావుకు జన్మదిన శుభాకాంక్షలు

-బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు



అనంతగిరి : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

కోదాడ మాజీ ఎమ్మెల్యే వెన్నెపల్లి చంద్రావు జన్మదిన వేడుకలను బుధవారం అనంతగిరి మండల గ్రామంలోని రామాలయంలో నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలకు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు పాల్గొని శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ నిండు ఆయుఆరోగ్యాలతో ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ అన్నారు. అలాగే స్థానిక అనంతగిరి గ్రామంలో ప్రతి ఏటా జన్మదిన సందర్భంగా రామాలయం నందు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగేశ్వరరావు, గవిని విజయ్, గండు లింగయ్య, మారుతి కొండయ్య, నాగరాజు, సైదులు తదితరులు నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని సంగారెడ్డి లో 11న బిసి జేఏసీ దీక్ష చేయనున్నారు



సంగారెడ్డి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 11 తేదీన మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా ఉంటుంది అని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. ఈ దీక్ష ద్వారా రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్లను సాధించుకోవడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర, కన్వీనర్ బట్టల మాన్ అర్జున్, ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం



పటాన్‌చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో భక్తుల సందడి కనిపించింది. ఉదయం ప్రత్యేక అభిషేకం నిర్వహించగా, సింధూర వర్ణంతో స్వామివారి విగ్రహాన్ని అలంకరించారు. అనంతరం భక్తులు స్వామివారి ప్రత్యేక దర్శనం పొందారు. సాయంత్రం వేళలో నిర్వహించనున్న లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆలయ నిర్వాహకులు, అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## అన్నదాన నిర్వాహకులకు ఘన సన్మానం



ఇల్లంతకుంట, నవంబర్ 5: తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం గ్రామంలో స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమంగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన కార్యక్రమ నిర్వాహకులను శాలువాలతో సన్మానిస్తూ, సమాజ సేవలో వారి పాత్రను ప్రశంసించారు. మొదటిసారే ఎంబీబీఎస్ సీటు సాధించిన బొంగోని నిశితను కూడా ఘనంగా సత్కరించారు.గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ ఇద్దరిని కూడా సన్మానం చేశారు. రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి నాడు కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం భక్తి, సేవ, సానుభూతి సమ్మేళనంగా మారిందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

## తేమతో సంబంధం లేకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**– గంట శ్రీనివాస్ రైతు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం ఆధారంగా వివక్ష చూపకుండా, తేమతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతు గంట శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ పంట పొలాలు సగ భాగం వరకు మాత్రమే వడ్లు కోయగా, ఇంకా అనేక మంది రైతులు పంట కోయలేకపోయారనీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్నదాత ఎంతో నష్టపోయారని ప్రభుత్వం రైతులపై పెద్ద మనసు చేసుకొని ఎలాంటి తేమాతో సంబంధం లేకుండా వడ్ల కొనుగోలు చేసుకునేలా చూడాలని మంచు ప్రభావంతో వడ్లు సరిగా మ్యాచ్యూర్ కావడం లేదనీ ఇప్పటికే కోసిన రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినా వడ్లు ఎండబెట్టే అవకాశం లేకుండా వర్షాలు కురుస్తూ ధాన్యం తడిసి పోతుంది. ప్రభుత్వం తేమ కారణంగా కొనుగోలు నిరాకరిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తేమ ప్రమాణాలను సడలించి, వర్షాల ప్రభావంతో నష్టపోతున్న వడ్లను తేమతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు

## టిపిఆర్ నివాసంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 5 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో, వారి కుమారుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి కన్నె స్వామి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. వందలాదిమంది అయ్యప్ప భక్తుల "శరణు అయ్యప్ప" ఘోషలతో పూజా స్థలం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప స్వాములు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చంద్రావుకు జన్మదిన శుభాకాంక్షలు.

**– కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి.**



కోదాడ : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

కోదాడ మాజీ ఎమ్మెల్యే వెన్నెపల్లి చందర్రావుజన్మదిన సందర్భంగా బుధవారం కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి లు పాల్గొని శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిండు ఆయురా రోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరు కుంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.

## కుక్క అడ్డు రావడం తో కారు పల్టీ కొట్టి మహిళ మృతి

మోతె నవంబర్ 5 తెలంగాణ పత్రిక



కారు పల్టీ కొట్టి మహిళ మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామంలో చోటు చేసుకుం ది పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా టి యస్ 05 ఈ యస్ 0537గల కారు హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు గా వెళుతున్న కారుకు అకస్మాత్ గా కుక్క అడ్డు గా రావడం తో ఒక్క సారిగా బ్రేక్ వేయడం తో కారు పల్టీ కొట్టి అన్న పర్తి రాణి వయస్సు 38 అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు మృతురాలి స్వంత గ్రామం తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం పోచవరం గ్రామస్థులు గా చెప్పారు మృతురాలు భర్త అన్న పర్తి సాయిరామయ్య వయస్సు 52 కాగా వీరికి ఇద్దరు పిల్లలు కూతురు 17 కుమారుడు కి 15 సంవత్సరాలు పిల్లలిద్దరికీ తీవ్ర గాయాలు కావడం తో హైదరాబాద్ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

# పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయంలో ఘనంగా కార్తిక పౌర్ణమి మహోత్సవాలు

**– తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం**
**– పులకించిన వీర కాశీపట్నం శివాలయం**

(తెలంగాణ పత్రిక నవంబర్ 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో వీర కాశీపట్నంలో వెలచి ఉన్న అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం తెల్లవారుజామున మూడున్నర గంటల నుండి విశేష అభిషేకాలు రుద్రహోమం రుద్రాభిషేకం వంటి పలు కార్యక్రమాలను కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించడం జరిగింది తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మడికంటి వీరభద్రం స్వామి వారి పర్యవేక్షణలో ఉదయం 3 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజలు మూడున్నర గంటలకు రుద్రహోమం నాలుగు గంటలకు రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తుల దర్శనార్థమై గుడిని శోభాయమానంగా స్వామివారి దర్శించుకొని భక్తులు స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు కార్తీకమాసం పౌర్ణమి సందర్భం గా భక్తులు దేవాలయ దర్శనం చేసుకొని దేవాలయం లో కార్తీక దీపాలు వెలిగించి కార్తీకమాసంలో మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే దీపారాధన మహోత్సవ కార్యక్రమాన్ని తెల్లవారుజామునే నిర్వహించడం జరిగింది కథ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రతిరోజు విశేషమైన పూజలతో భక్తులకు ఎంతో నమ్మకమైన బసవేశ్వర స్వామిగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయంగా తిరుమలాయపాలెం మండలంలో ప్రత్యేకతలు ఏర్పరచుకున్న ఈ దేవాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయం ధర్మకర్తలు చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత దంపతులు వీరి కుమారుడు మడికంటి శంకర్ స్వామి నాగమణి ధర్మపత్ని తో ప్రతిష్టాత్మకంగా గుడిని వారే స్వయంగా నిర్మించి వారే ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గుడిని దినదిన అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పండుగ పర్వదినాలలో ఎన్నో విశేషమైన పూజలు మాస పూజలు ఏకాదశి పూజలు రుద్ర హోమాలు ప్రతిరోజూ అభిషేకాలు కార్తీకమాసంలో ఇంకో ప్రత్యేక అభిషేకాలు రుద్రహోమాలు లాంటివి చేయడం జరుగుతుంది. ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారిని దర్శించుకునేటందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం శివాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత మడికంటి శంకర్ గురుస్వామి నాగమణి ధర్మపత్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి. భవాని, దంపతులు కుమార్తె బవీన రామనబోయిన రవి చామకూరి వీరభద్రం దొండేటి నిర్మల్ రావు పిట్టల పాపారావు పప్పుల ప్రసాద్ అజ్మీర జగదీష్ బోడ రవి గంగుల లింగయ్య చందావత్ భాస్కర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న "సల్మాన్"

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– నవంబర్ 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. మతం అనేది మనిషిని విడదీయడం కోసం కాదు, ప్రేమతో కలిపి ఉంచడం కోసం అని చెప్పే సత్యాన్ని, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన ఐజేయు, జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు సల్మాన్ తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపిస్తున్నారు. మత సామరస్యం అలాగే మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం సల్మాన్. గత నాలుగేళ్లుగా ప్రతి కార్తీక పౌర్ణమి నాడు, సల్మాన్ అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు.



ఈ సందర్భంగా నేడు గాంధీనగర్ గ్రామంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్ కుటీరంలో ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో, ఆయన స్వయంగా భక్తులకు ఆహారం, నీరు, అవసరమైన వసతులు అందిస్తూ.. మతసామరస్యానికి అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప గురుస్వామి యాదగిరి గోవర్ధన్, సల్మాన్ ను ఆశీర్వదిస్తూ.. మతసామరస్యానికి ఆయన చేస్తున్న సేవను ప్రశంసించారు. ఇలాంటి యువకులు సమాజానికి ఆదర్శం అని గురుస్వామి అభినందించారు. సల్మాన్ చేస్తున్న సేవాభావాన్ని అయ్యప్ప స్వాములు మెచ్చుకొని, ఆయనను మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా కొని ఆడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గోవర్ధన్ తో పాటు, వాసం వీరస్వామి, వాసం సురేష్, అజ్మీరా రమేష్, గంగిశెట్టి రాకేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సామినేని రామారావు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

(తెలంగాణ పత్రిక నవంబర్ 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఇటీవల దారుణ హత్యకు గురైన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా పరామర్శించారు. బుధవారం నాడు మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, గురిజాల హనుమంత రావు, బొడ్డు వెంకట్రామయ్య, సామినేని అప్పారావు, పాపిటి రంగారావు, సామినేని బాబురావు, గడ్డం శ్రీనివాసరావు, వేముల నర్సయ్య తదితరులు రామారావు నివాసానికి వెళ్లిన సందర్భంలో అక్కడ నుండి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఫోన్ చేసి రామారావు కుమారుడు సామినేని విజయ్‌తో మాట్లాడించారు. మాజీ ఎంపీ నామ వారితో మాట్లాడుతూ జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రామారావు వంటి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అటు పార్టీకి, ప్రజా ఉద్యమానికి పెద్ద నష్టం అని అన్నారు. తనతో ఫోన్‌లో మాట్లాడిన రామారావు కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. రామారావు హత్యను నామ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ప్రజా నాయకులపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు





**– శివునికి మరియు విష్ణువు కు ప్రీతికరమైన రోజు.**
**– దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**

హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

బుధవారం రోజు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ మాట్లాడుతూ.. కావున కార్తిక దీపాలను వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని ఈ పండుగను శుభదినంగా జరుపుకుంటారు. అలాంటి ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటి లోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగు నింపాలని ఆనంద కాంతులు ప్రతి కుటుంబం,ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు బుధవారం రోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేసిన తదనంతరం దేవస్థానంలో వచ్చినటువంటి భక్తులకు, ప్రజలకు పులిహోర,లడ్డును ప్రసాదంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్త రామ్ రెడ్డి, ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దక్షిణ కాశీ ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర

**- భక్తులతో కలిసి స్వామిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**- శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయ పరిసర ప్రాంతాలు**

మంచాల నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం జాతర ప్రారంభమైంది. 15 రోజుల పాటు జరగనున్న ఈ బుగ్గ జాతర కార్తిక పౌర్ణమి రోజున ప్రారంభ మైంది. రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం, ఆరుట్ల గ్రామ సమీపంలో పచ్చని పంట పొలాల మధ్య ఈ క్షేత్రం వెలిసింది. తెల్లవారుజామున నుండే భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ ప్రతి సంవత్సరం పవిత్ర కార్తిక మాసంలో పౌర్ణమి నుంచి అమావాస్య వరకు 15 రోజుల పాటు జాతర జరుగుతుంది. ఈ క్షేత్రంలో నీరు తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తోంది. ఇక్కడ శ్రీరాముడు శివారాధన చేశారని ప్రసిద్ధి. ఈ దేవాలయంలో శివుడు లింగరూపంలోనే కాకుండా విగ్రహ రూపంలో దర్శనమిస్తారు. ఉదయం ఎమ్మెల్యే మల్



రెడ్డి రంగారెడ్డి భక్తులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. 15 రోజులు జరిగే ఈ జాతరకు ఏర్పాట్లను పరిశీలించారు. కొన్నిచోట్ల ఏర్పాట్లపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని అన్నారు. 20 లక్షల నిధులతో నిర్మించే వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాద కౌంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగిలి ఉన్న పనులపై యుద్ధ ప్రాతిపదికన త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పూర్తిచేసిన పనులను పరిశీలించడానికి మూడు రోజుల్లో వస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,డైరెక్టర్ సుబ్బారు మల్లిక,ఓబీసీ చైర్మన్ సుబ్బారు పాండు,ఏసీపీ కేపీవీ రాజు,సీఐ మధు,ముత్యాల రాజశేఖర్,మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు,కార్యకర్తలు,మండల అభివృద్ధి అధికారి బాలశంకర్,దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్,ఆరుట్ల గ్రామ కార్యదర్శి వెంకటేష్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పై పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ సంఘం ఐ ఎఫ్ బ్ల్యూజే

**- టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు సౌడమల్ల. యోహన్**

**- ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూ జె 75 వజ్రోత్సవ సంబరాలు.**

హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

జర్నలిస్టుల సమస్యల పట్ల జాతీయ వ్యాప్తంగా 75 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ జర్నలిస్టు సంఘం ఐఎఫ్ డబ్ల్యూ జె అని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జే 75వ వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ మాట్లాడుతూ దేశంలోనే ఐ ఎఫ్ డబ్ల్యూ



జె తొలి జర్నలిస్ట్ యూనియన్ అని 1950 అక్టోబర్ 28 తేదీన ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని, అప్పటినుండి జర్నలిస్టుల సమస్యల పైన ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఫెడరేషన్ ముందుంది అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల పైగా జర్నలిస్టు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే ఇరుడి రాష్ట్రాలతో పాటు శ్రీలంక,నేపాల్,భూటాన్ లోని జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యల పైన అంతర్జాతీయ స్థాయిలో కూడా చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐ ఎఫ్ డబ్ల్యూ జె కొన్ని ప్రధాన డిమాండ్ లను ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తుంది అన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొడక్షన్ యాక్ట్ తక్షణ అమలు చేయాలని, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశవ్యాప్తంగా కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఏ బూ సి సంపత్, జిల్లా నాయకులు అరికిల భానుచందర్ , ఎండి ఖాజా ఖాన్, తోడేటి ఎల్లస్వామి, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కండెం వంశీ, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తున్న జల్లేపల్లి స్వయంభు వెంకటేశ్వర స్వామి

**- పకృతి సోయగల మధ్య ఎత్తయిన గూని గుట్టలో వెలసిన స్వయంభు వెంకటేశ్వర స్వామి**

**- మంత్రి పొంగులేటి చొరవతో నాలుగు కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం**

**- భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్**

(తెలంగాణ పత్రిక నవంబర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని జల్లేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎత్తైన గూని గుట్టలో స్వయంభు వెంకటేశ్వర స్వామి వెలిచారని గత 70 సంవత్సరాల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కొంత కాలం పాటు పురుషోత్తయిగూడెం గ్రామానికి చెందిన రామలింగయ్య కు కలలో కనిపించి ఫలానా గునీ గుట్టలో నేను స్వయంభు వెల్చానని కనిపించడం తో తెల్లారి మరసటి రోజు ఆ గుట్ట పైకి కొందరు గ్రామస్తుల సహాయంతో పైకి వెళ్లి చూడగా అక్కడ వెంకటేశ్వర స్వామి సొరంగంలో విశాలంగా వెలిసి ఉన్నాడు అప్పటి నుండి ఆయన వృద్ధాప్యం వరకు ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు అనంతరం తన కుమారుడు నిర్వహించగా ఇరువురు వృద్ధాప్యం చెందడంతో జల్లేపల్లి గ్రామానికి చెందిన పోట్ల రామకృష్ణయ్య కొన్ని సంవత్సరాలు పాటు



ఉత్సవాలను నిర్వహించారు. అంతకుముందు సరేనా రహదాసౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణం లో భక్తులు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం లో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి భక్తులు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి ని ప్రాధేయపడగ సుమారు నాలుగు కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు వెంకటేశ్వర స్వామికి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తామని ఈ వేడుకల్లో చుట్టుపక్కల పురుషోత్తయిగూడెం జోగులపాడు పాతర్లపాడు గోల్ తండా పాతర్లపాడు తిప్పారెడ్డి గూడెం హైదర్ సాయి పేట పడమటి తండా గిరిజన తండాల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని పూజిస్తూ తమ కోరికలను కోరుకుంటారని ఎంతో మహిమగల వెంకటేశ్వర స్వామిని ఆయనను భక్తితో పూజిస్తే వరాలు ఇస్తాడని ఆయన తెలిపారు రోడ్డు నిర్మాణంలో ఎలాంటి



ఆటంకాలు లేకుండా సజావుగా పనులు నడుస్తున్నాయని అతి త్వరలో బీటీ నిర్మాణం అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి తో వచ్చే కార్తీక పౌర్ణమి కల్లా ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానాన్ని ఏర్పాటు చేయగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ హెడ్ కానిస్టేబుల్ హరీష్ కోట్ల కిరణ్ అన్నదానాన్ని ప్రారంభించారు ప్రారంభించారు ఆయన ఎంతో సంతోషంతో భక్తులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా ప్రశాంతంగా తమ కోరికలు కోరుకొని ప్రశాంతంగా వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్, మేకల సైదులు, చిప్పరపల్లి రమేష్ పోట్ల నరేష్, దడిదల యుగంధర్, దడిదల రవి, దడిదల అశోక్, తురక వెంకన్న, దడిదల వెంకన్న గుర్రాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెనుగోలు గుట్ట పై ఉన్న ప్రజలకు వైద్య సేవలు. జిల్లా వైద్యాధికారి మరియు మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు. వైద్య పరీక్షలు

వాజేడు తెలంగాణ పత్రిక నవంబర్ 5

మండల కేంద్రంలో జిల్లా వైద్యాధికారి మరియు, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు .పి.హెచ్. సీ వాజేడు పరిధిలో గల పెనుగోలు గుట్ట 16 కిలోమీటర్ల కాలినడకతో వాజేడు హెల్త్ అసిస్టెంట్. చిన్న వెంకటేశ్వర్లు , ఫోను వాసులతో కలిసి నాలుగో తారీఖు వెళ్లడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి కుటుంబాలకు దోమల నియంత్రణ లో భాగంగా ఇంటి లోపల దోమల మందు స్ప్రింగ్ చేయటం జరిగిందిచేయడం జరిగింది. మొత్తం జనాభా 35 గాను 25 మందికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 02 positive మందులు ఇచ్చి తగు తీసుకోవలసిన



జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగింది. జిల్లా వైద్యాధికారి మరియు ,మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఆదేశాల మేరకు పి హె సీ వాజీడు పరిధిలో గల పెనుగొలు గుట్టకు సుమారు 16 కి. మి,కాలినడకన. వాజేడు హెల్త్ అసిస్టెంట్ "చిన్న వెంకటేశ్వర్లు పెనుగొలు వాసుల ల తో కలసి 04.11.2025 న వెళ్లడం జరిగింది 05.11.25 న తిరిగి రావడం జరిగింది, మొత్తం 10 ఇండ్ల కి దోమల నియంత్రన లో భాగంగా ఇంటిలోపల ( ప్రతి ఇంటీకి స్ప్రేయింగ్ ) చేయడం జరిగింది మొత్తం పాపులషన్ -35,గాను 25 మందికి అర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో 02 పాజిటీవ్ మందులు ఇచ్చి తీసుకోవసల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది, సీసనల్ డీజీసెస్ గురించి అవగాహనా కల్పించడం జరిగింది.

# పొలస్తేశ్వరాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- భక్తుల రద్దీతో శివనామస్మరణతో మారుమోగుతున్న ఆలయం.**



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 5

జగిత్యాల్ జిల్లా నుండి 7కిలోమీటర్ల దూరంలో ధర్మపురి రోడ్డులో ఉన్న పొలాస గ్రామంలో పొలస్తేశ్వరాలయం చాలా ప్రసిద్ధి చెందింది.వ్యవసాయ పొలాలతో చుట్టుముట్టబడిన ఈ ఆలయం జాతీయ రహదారికి సమీపంలో ఉంది, ఇది మంచి సందర్శన స్థలం. ఇక్కడ పూజించబడే శివలింగం స్వయం భూ ఆవిర్భావం నుండి అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తుంది. పొలస్తేశ్వ రాలయంలో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకుంటున్నారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన, భక్తులు దానధర్మాలు చేస్తూ పుణ్యం సంపాదించుకుంటున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి



హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

గత వారం తుఫాన్ వల్ల వరి, పత్తి పంటలు దెబ్బతిన్నది అట్టి విషయం మరిచిపోక ముందే నిన్న మళ్ళీ కురిసిన వర్షాలకు జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట , కేశవపురం, జమ్మికుంట పట్టణంలోని వరి పంటలు కింద పడ్డాయని వాటిని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించిన కొలకాని రాజు, ఆకుల రాజేందర్ నాయకులు మాట్లాడుతూ, నీటిలో మునిగిన వరి పంట మొత్తం ఎర్రబడి రంగు మారింది, నీటిలో మునిగిన వడ్లు మొలకెత్తి రైతులు నష్టపోతున్నా, ప్రభుత్వాధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం లేదు, వెంటనే నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ప్రభుత్వం ద్వారా రైతులకు ఎకరాకు మూప్పై 30,000 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో కైలాసకొటి గణేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ముకుంద సుధాకర్, అప్పాల రవిందర్, మాదరి శంకర్, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నయ నగర్ లో ఎం ఎం సోలార్ సొల్యూషన్స్ బ్రాంచ్ ఘన ప్రారంభం.

**- సోలార్ అపెక్స్ తో విద్యుత్ బిల్లులపై 100% ఆదా.**

**- సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల సబ్సిడీ**



కోదాడ : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

యువత ఆధునిక వ్యాపార సంస్థలను ఎంచుకోవడం అభినందనీయం ప్రజలు సోలార్ విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు,అల్తాఫ్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయానగర్ చిన్న మసీదు సమీపంలో నూతనంగా (ఎంఎం) సోలార్ సొల్యూషన్స్ బ్రాంచ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సోలార్ అపెక్స్ తో సౌర విద్యుత్తును సులభతరం చేస్తుందన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎం సోలార్ సొల్యూషన్స్ వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసు కోవాలన్నారు. యువత ఆధునిక వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎం సోలార్ సొల్యూషన్స్ నిర్వాహకులు షేక్ మోసిన్, ఎపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ షోహబ్ అలీ, కో ఫౌండర్ మహమ్మద్ నాజీమ్ షరీఫ్ సేల్స్ హెడ్ షకీబ్ ,ఇర్ఫాన్, నాయకులు మహబూబ్ జానీ అల్తాఫ్ హుస్సేన్ కందుల కోటేశ్వరరావు షేక్ షఫీ షాబుద్దీన్ గంధం యాదగిరి భాజాన్ జహీర్ మహమూద్ అంబటి కర్ర శ్రీనివాసరావు కంపెనీ ప్రతినిధులు స్థానిక యువకులు తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



నూతనకల్, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)

నూతనకల మండలం చిల్పకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు బాణాల సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి బాణాల అనసూయమ్మ దిశదశకర్మ కార్యక్రమానికి హాజరైన నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మండల నాయకులు చూడి లింగారెడ్డి,బిక్కి బుచ్చయ్య గౌడ్, పులుసు లింగమల్లయ్య, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్,విజయ్ కుమార్,వీరు యాదవ్, చిరంజీవి, యాదగిరి,వెంకన్న, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చందర్రావు కు జన్మదిన శుభాకాంక్షలు.



కోదాడ: నవంబర్ 05 (తెలంగాణ పత్రిక).

కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు 86వ జన్మదిన సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు, కాంగ్రెస్ నాయకులు కొమరగిరి రంగారావు లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ చందర్రావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## వేముల మార్కండేయుల సేవలకు సత్కారం



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ తెలంగాణ పత్రిక

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా మూడు దశాబ్దాలుగా అంకిత భావంతో పనిచేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త వేముల మార్కండేయులు సేవలను గుర్తించి, ఆయనను చేనేత తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ద్యావనపెల్లి సత్యనారాయణ బుధవారం నెహ్రూనగర్ హనుమాన్ టెంపుల్‌లో శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ద్యావనపెల్లి సత్యనారాయణ , "వేముల మార్కండేయులు ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేదలకు చేరేలా కృషి చేస్తూ, ప్రభుత్వం- ప్రజల మధ్య వారధిగా నిలుస్తున్నారు" అని అన్నారు. చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని కోరారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని, వారి కుటుంబాలకు విద్యా, వైద్య భరోసా కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని, ఇల్లు లేని నిరుపేద చేనేత కుటుంబాల కోసం ప్రత్యేక చేనేత కాలనీ ఏర్పాటు చేయాలని కూడా ద్యావనపెల్లి సత్యనారాయణ కోరారు. వేముల మార్కండేయులు చేసిన సామాజిక సేవలకు హాజరైన నాయకులు, చేనేత కార్మికులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## 'పార్టీ అండ, ప్రజాబలంతో ఎస్సీల అన్యాయాలపై పోరు': కత్తెరపాక రాజేశ్

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 5:

టీపీసీసీ ఎస్సీ విభాగం జాయింట్ సెక్రటరీగా నియామకంబీ నిర్మల్‌లో ఐక్య సంఘాల అపూర్వ సన్మానం అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఎదగాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న యువ నాయకుడు కత్తెరపాక రాజేశ్‌కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అరుదైన అవకాశం లభించింది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, కామన్పల్లి గ్రామానికి చెందిన రాజేశ్‌ను టీపీసీసీ ఎస్సీ విభాగం జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ వర్గాల్లో, ముఖ్యంగా దళిత సంఘాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తమ బిడ్డకు దక్కిన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని, జిల్లా కేంద్రమైన నిర్మల్‌లో రాజేశ్‌కు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బహుళ సంఘాల ఐక్యత: అపూర్వ సన్మానం కత్తెరపాక రాజేశ్‌ను అభినందించడానికి నిర్మల్‌లో జరిగిన సభ ఒక ఐక్యవేదికగా మారింది. కాంగ్రెస్




శ్రేణులతో పాటు వివిధ సామాజిక, ఉద్యోగ, మీడియా సంఘాలన్నీ ఏకమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. సన్మానంలో పాల్గొన్న ప్రధాన సంస్థలు: కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా నాయకత్వం జేఏసీ ఎమ్మార్పీఎస్ నేతలు అంబేద్కర్ సంఘం ప్రతినిధులు దండోరా సంఘం నాయకులు ప్రెస్ రిపోర్టర్ల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (నిర్మల్ జిల్లా) ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు రాజేశ్‌కు శాలువాలు కప్పి, తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఒక దళిత నాయకుడికి ఇంతటి బహుళ వర్గాల మద్దతు లభించడం జిల్లాలో తొలి సారి అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

"ఎస్సీల కన్నీరు తుడవడమే నా తొలి బాధ్యత" ఈ సందర్భంగా సన్మానాన్ని స్వీకరించిన కత్తెరపాక రాజేశ్ ఉద్వేగంగా ప్రసంగించారు. "తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన అపారమైన నమ్మకాన్ని నా చివరి శ్వాస వరకు నిలబెట్టుకుంటాను. ఈ సన్మానం నా బాధ్యతను మరింత పదింతలు పెంచింది. నా నియామకం కేవలం ఒక పదవి కాదు, దళితుల గొంతుకగా నిలబడే ఒక అవకాశం గా భావిస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గాల పై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, దాడులపై పోరాడటమే నా మొదటి బాధ్యత. బడుగు బలహీన వర్గాల కన్నీరు తుడవడానికి నా శక్తిమేరకు పనిచేస్తాను." అంతేకాక, తన స్వస్థలం అయిన జన్నారం మండలంలోని ప్రతి చిన్న సమస్యపైనా దృష్టి సారించి, స్థానిక నాయకులను కలుపుకొని పోయి అభివృద్ధికి పాటుపడతానని రాజేశ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సామాజిక న్యాయానికి ఈ నియామకం ఒక నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించినందుకు టీపీసీసీని అభినందిస్తూ సభ ముగిసింది.

## కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య పట్ల అవగాహన సదస్సు, మరియు ప్రోటీన్ పౌడర్,పండ్లు,పంపిణీ

వాజేడు తెలంగాణ పత్రిక నవంబరు 5.

వాజేడు మండల కేంద్రంలోని ఏడ్చులపల్లి కొత్తూరు గ్రామంలో, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, ఆరోగ్య పట్ల అవగాహన కల్పించారు. అలాగే ప్రోటీన్ పౌడర్,పండ్లు ,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాజేడు ప్రభుత్వ వైద్య అధికారి కొమరం మహేందర్, కాఫెడ్ స్వచ్ఛంధ ఈ డైరెక్టర్ లూర్థు రాజు హాజరు కావడం జరిగింది. ముందుగా ప్రోటీన్లు మన శరీరానికి అవసరమై నా పోషకాలు అవి శరీరం కణజాలం యొక్క భాగంలో ఒకటి మరియు ఇంధన వనరులుగా కూడా బాగా పని చేస్తాయి. యొక్క ప్రోటీన్ లో, కార్బన్ హైడ్రేట్లు, వలే అదే శక్తి సాంద్రతను కలిగి ఉంటాయి. ప్రోటీన్లు , పండ్లు, తీసుకోవటం వలన చాలా ఆరోగ్యంగా ఉంటారని. చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆరోగ్యమైన శిశు




వు కొరకు అన్ని కలిసిన పౌష్టిక ఆహారము అనగా ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు పప్పు, మాంసము, చాపలు ఎక్కువ తీసుకోవాలని మీరు ముందు మీరు ఆరోగ్యంగా ఉండాలి మీరు ఆరోగ్యంగా ఉంటేనే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యం ఉంటదని చెప్పడం జరిగింది. బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, త్వరగా కోలు కోవడానికి సరైన విశ్రాంతి తీసుకోవాలని, పోషకాహారం తినాలి మరియు శుభ్రత ను పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం. బిడ్డకు పాలు పట్టేటప్పుడు సరైన జాగ్రత్తను తీసుకోవాలని




కుటుంబ సభ్యుల సహాయం కూడా తీసుకోవాలని అలాగే వైద్యుని సూచనలు పాటించాలని చెప్పడం జరిగింది. కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు గారి ఆదేశాల మేరకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి. వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది హనుమంతు, వాజేడు ,వెంకటాపురం, మండలాల యానిమేటర్స్ సిహెచ్ భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం

– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:– జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో,నవీన్ యాదవ్ గెలుపుకై కొత్వాలతో పాటు పాల్వంచ సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి,వి నవీన్ యాదవ్, విజయం తథ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.,నవీన్ యాదవ్,విజయాన్ని కాంక్షిస్తూ,రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి, ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలోని, పాల్వంచ, సుజాత నగర్, మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హైదరాబాదులో ప్రచారానికి వెళ్లారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని నియోజకవర్గ పరిధిలో



బోరబండ,రాజు నగర్, డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను,కొత్వాలతో, పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర



హనుమంతరావు, పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి శేఖర్,ఆర్టీఏ నెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏడి ఈ, వై, వెంకటేశ్వర రావు, కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, నాయకులు కాపా శ్రీనివాసరావు, ఎస్ కే అబీద్,చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు



కోదాడ : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో అనంతగిరి లోని రామాలయంలో వేనేపల్లి అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా రామాలయంలో స్వామి వారికి వేనేపల్లి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువా, పూల బొకే, గజమాలలతో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు



మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, వేనేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరులకి మరణం లేదు,వారు, ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా నిలుస్తారు

– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, కందగట్ల సురేందర్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపండి పిలుపులో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి చర్ప కృష్ణ అధ్యక్షతన టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమర వీరుల స్తూపం వద్ద మండల నాయకులు సూరేపల్లి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా జెండా ఎగురు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానుద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, హాజరై మాట్లాడుతూ, భూమికోసం భూక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని



మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్ధవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేళ్ళతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని,వారి త్యాగాలను వెలకట్టలేనిమని నూతన సమాజం కోసం అమరులు చూపిన త్యాగాల బాటలో పునరక్మీతం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవ కారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య చారు మజుందార్ వీరితో పాటు కాచనపల్లిలో ఐదుగురు కామ్రేడ్స్ మరియు అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని, వారి ఆశయ సాధనలో ప్రయాణించాలని,అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేశారు, గోదావరి పరివాహక ప్రాంతంలో త్యాగాలతో అమరులైన విప్లవ వీరులు ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందు తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల నాయకులు మీసాల రాములు, మోకాళ్ళ ప్రసాద్,చర్ప వెంకటేష్, పునికిపాటి ప్రభాకర్,చర్ప పెత్రు, వట్టం సీతారాములు, చర్ప నారాయణ, కుంపటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5 పరిధిలో అడవిలో ఏర్పాటు చేసిన 5 బి బోర్ హెూల్స్ పరిశీలించిన

– ఐ ఎన్ టీ యు సి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండీ రజాక్.

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి బొగ్గు గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. అదేవిదంగా 1 పీవీకే 5పరిధిలో అడవిలో ఏర్పాటు చేసిన 5బి బోర్ హెూల్స్ పరిశీలించిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, పీవీకే 5 గని పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హెూల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హెూల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హెూల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు



బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం గాని, ఎస్ %డ% పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ,ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్,గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురు కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్లే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హెూల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది,అదేవిదంగా 5బి బోర్ హెూల్స్ వద్ద పనిచేసే ఆపరేటర్స్ కు పని ప్రదేశాలకు వెళ్లే రోడ్ ను మరమ్మతులు చేయాలనీ, ఆపరేటర్స్ వుండే షెల్టర్ లో గేట్ లు ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగినది. వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్లే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హెూల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ ను మరియు వారికీ సౌకర్యాలు త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఐ ఎన్ టీ యు సి నాయకులు ఎండీ రజాక్, వైస్ ప్రెసిడెంట్, చిలక రాజయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# దొంగను చాకచక్యంగా పట్టుకున్న జమ్మికుంట పోలీసులు

– వరుస దొంగతనాలు చేపట్టిన దొంగ అరెస్ట్.
– సిబ్బందిని అభినందించిన హుజురాబాద్ ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్.

హుజురాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో కె. రామకృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జమ్మికుంట తన సిబ్బందితో కలిసి మోతుకులగూడెం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఒక ఆటో నంబర్ టిజి 25 టి 0229 అనుమా నాస్పదంగా కనిపించగా, దాంతో ఆ ఆటోను ఆపి తనిఖీ చేయగా, ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగంలో కట్టి వున్నది. దాని పై అనుమానం రావడంతో, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా, అతను తన పేరు సోమ సారయ్య. జమ్మికుంట నివాసి అని తెలిపాడు. తండ్రి రాజయ్య ఆటో డ్రైవర్, హౌసింగ్ బోర్డు కాలనీ,అతనిని వివరించగా తాను 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్యమ్మను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష పడిందని, సుమారు 15 సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించినట్లు చెప్పాడు. జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి. వారివద్ద నుండి దొంగతనాలు చేసి సులభం గా డబ్బు సంపాదించవచ్చని నేర్చుకున్నట్లు తెలిపాడు. జైలు నుండి విడుదలైన అనంతరం, జీవనోపాధి కోసం ఒక ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసి, దానిని నడుపుతూ ఆదాయం తక్కువగా ఉండటంతో,సులువైన మార్గంలో డబ్బు సంపాదిం చాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. తన ఆటోలో గడ్డపారను ఎల్లప్పుడూ





ఉంచుకొని, రాత్రి సమయాల్లో పాపులను లక్ష్యంగా తీసుకొని దొంగతనాలు చేసినట్లు తెలిపాడు. అతడు చేసిన నేరాలు మొదటి నేరం–ధర్మారం గ్రామంలో ఉన్న ఒక ఇంటిలో తలుపు తాళం విరగగొట్టి అక్రమంగా ప్రవేశించి. ఇంటిలోపల ఉన్న ఇనుప అల్మరా (సఫ్) తాళం కూడా ఎరగగొట్టి, దానిలో నుండి సుమారు 4 తులం బంగారం మరియు నగదు రూ.20,000/– దొంగతనం చేసినాను అనంతరం, ఆ తులం బంగారాన్ని హన్మకొండ బస్ స్టాండు వద్ద ఒక తెలియని వ్యక్తికి అమ్మి సొమ్ము చేసి కొన్నాను. కల్యాణ్ జువెల్లర్స్, జమ్మికుంట, షాపు షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి, 2 కిలోల వెండి ఆభరణాలు మరియు 2 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి సొమ్మును ఖర్చు చేసుకున్నాడు. వెండి వస్తువులలో కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి. మిగిలిన వాటిని తన వద్ద ఉంచుకున్నట్లు తెలిపాడు. కొండూరు కాంప్లెక్సలోని కిరాణా దుకాణం షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి రూ.20,000 నగదు దొంగతనం చేశాడు.స్కూల్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ల్యాప్టాప్ బ్యాగ్ దొంగతనం చేశాడు. తర్వాత స్కూల్ పక్కన ఉన్న చిన్న పాపుల డోర్లు కూడా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు కానీ విలువైన వస్తువులు లేకపోవడంతో అక్కడినుండి తన ఆటోలో హన్మకొండకు పారిపోయాడు. తర్వాత బ్యాగ్ ఓపెన్ చేయగా అందులో ల్యాప్టాప్ లేకపోవడంతో ఖాళీ బ్యాగ్ను అవసరానికి ఉంచుకున్నాడు.అట్టి నల్ల రంగు ఖాళీ బ్యాగ్ను పోలీసులకు అప్పగించగా, వారు స్వాధీనంలోకి తీసుకున్నారు..ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ అండ్ వర్క్స్, కొండూరు కాంప్లెక్స్,జమ్మికుంటలోని డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ వద్దకు వెళ్లి, షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో ప్రజలు అక్కడ సంచరిస్తుండటంతో, రాత్రి సుమారు 3.00 గంటల సమయంలో అక్కడి నుండి ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ షాప్ వద్దకి వెళ్లి షట్టర్ లిస్ట్ చేసి అందులో నుండి 5 గ్రాముల ముక్కు పుడకలు దొంగ తనము చేసుకొని అక్కడి నుండి అదే రాత్రి హన్మకొండ కు పారిపోయాడు.పోలీస్ వారు నేరస్థుడి నుండి 1.535 కిలో గ్రాములా వెండి వస్తువులు, 5 గ్రాముల బంగారు ముక్కు పుడకలు మరియు 38,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# టిఆర్పి నిర్మల్ జిల్లా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా 'రాథోడ్ తారాచంద్' నియామకం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) నిర్మల్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా లోకేశ్వరం మండలం నగర్ తండాకు చెందిన రాథోడ్ తారాచంద్ నియమితు లయ్యారు. ఆయన నియామకాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వం బుధవారం అధికారికంగా వెల్లడించింది. ఈ సందర్భంగా రాథోడ్ తారాచంద్ మాట్లాడుతూ తన పై విశ్వాసం తో ఈ కీలక బాధ్యతలను అప్పగించిన టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న కు మరియు రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు మనోజ్ కు అదేవిదంగా జిల్లా, మండల పార్టీ కమిటీ సభ్యులకు గ్రామ స్థాయి కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియా కార్యకలాపాల పై కార్యాచరణ ప్రణాళికలను డిజిటల్ వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు మరియు లక్ష్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అదే విధంగా పార్టీలోని ప్రతి కార్యకర్త స్వరం బలంగా వినిపించేలా, వారికి తగిన శిక్షణ, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా సోషల్ మీడియాలో పార్టీ బలోపేతం కోసం అత్యంత నిబద్ధతతో పని చేస్తూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వం విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఎల్లవేళలా పాటుపడతానన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలపరుస్తూ టిఆర్పి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలియజేశారు.



# గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి

– జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కేంద్ర గ్రంధాలయాభివృద్ధితో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయంలో అనేక మౌళిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందని అన్నారు. గ్రంధాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ద వడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంథాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో అఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు శివాలయంలో మార్మోగిన శివనామ స్మరణ





పెద్ద గూడూరు/ గంగారం:– నవంబర్ 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–

మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని గూడూరు సనాతన శివాలయంలో, కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు. ఆలయంలో ఉన్న గణపతి దేవుడికి, ఏకశిలపై విగ్రహ రూపంలో ఉన్న శివపార్వతుల కు పూజలు చేసి, లింగ రూపంలో ఉన్న స్వామివారికి పూజలు, అభిషేకాలు చేసిన భక్తులు. శివాలయంలో మార్మోగిన శివనామ స్మరణ. కార్తీకమాసంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తగ్గట్టుగా, శివాలయ దేవాదాయ కమిటీ వారు, వసతులను కల్పించినందుకుగాను , శివాలయ దేవాలయం కమిటీ వారికి భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం

తుర్కపల్లి ,నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని మైసని గుట్ట పైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని కార్తీక పౌర్ణమి పురస్కరించు కొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణమంటపానికి తీసుకొని వచ్చారు.అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు.కళ్యాణ అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు ,మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, కొక్కొండ సత్తయ్య, పలుగుల లింగయ్య, గుడి పూజారులు టి .చక్రపాణి, రవి, సంతోష్, కరణం రాజేశ్వర్ శర్మ పబ్బోజు వీర బ్రహ్మాచారి , పబ్బోజు దశాంత్, అన్నదాత లక్కాకుల కర్ణాకర్, గ్రామస్తులు దొమ్మాట బాబు, పోతరాజు నరసింహులు, తోడేటి జహంగీర్, పలుగుల ప్రేమ్చందర్, కనక రాజు, పోగుల శ్రీను, కొక్కొండ రాము ,గడ్డమీది మధు, జేరిపోతుల యాదగిరి, ఇటుక పల్లి భాస్కర్, గొర్ల రామచంద్రం ,ఎరుకల శ్రీను, చెన్నూరి మహేష్, గడ్డమీది వేణు, సుమారు 15 గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్వాడీ గో బ్యాక్ జెఎసి జిల్లా కన్వీనర్ గా సతీష్

**–కో కన్వీనర్ గా కల్లెపల్లి రవి**



**పెద్దపల్లి, ఆర్సీ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

మార్వాడీ గో బ్యాక్ జెఎసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెద్దపల్లి పట్టణానికి పోలం సతీష్ యాదవ్, జిల్లా కో కన్వీనర్ గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన కల్లెపల్లి రవిని నియమించినట్లు రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ (సన్నీ) తెలిపారు.ఈ మేరకు బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్( సన్నీ) మాట్లాడుతూ,గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార,ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా తమపై నమ్మకంతో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ గా నియమించిన సన్నీకి సతీష్, రవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, బొడ్డుపల్లి రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం లో కార్తిక శోభ

**–పోటెత్తిన భక్తజనం**



**వాంకిడి,నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):–**



వాంకిడి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శివకేశవ ఆలయంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.హిందువులు కార్తీక పౌర్ణమి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావిస్తారు. ఈ సందర్భంగా భగవాన్ శివుడు, శ్రీమహావిష్ణువు, తులసి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు వేకువజామున నాలుగు గంటలకు కాకతీయుల కాలంలో రుద్రమదేవి నిర్మించిన శివ కేశవ ఆలయం పక్కన ప్రవహిస్తున్న చిక్లి నదిలో పవిత్ర స్నానాలు చేసి, నది లో దీపాలను వెలిగించి వదిలి ,గంగమ్మ కు హారతి ఇచ్చారు. ఇలా చేయడం వల్ల పితృ,మాతృ దోషాలు తొలగి పుణ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. తర్వాత ఆలయంలో భక్తులు శివలింగానికి అభిషేకం చేసి "ఓం నమః శివాయ" మంత్ర జపంతో భగవంతుని ఆరాధించారు. ఆలయంలో 12 గంటలకు 10 మంది దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసి సాయంత్రం అర్చకులు తులసి వివాహం జరిపారు. భక్తులు ఉపవాసం పాటించి, దానధర్మాలు చేస్తూ ఆధ్యాత్మికతను వ్యక్తపరిచారు. . ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ గాదె ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, అర్చకులు మనోజ్ పాండే, తిరి కోవెల రాములు, వెంకటేశ్వర్లు, విభూతి శివశంకర్, ఏకబిల్వం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ సీఐగా సిహెచ్ శ్రీనివాస్

**–చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**–శాంతి పద్ధతుల పరిరక్షణకు ప్రజల సహకరించాలి**

**–నిజామాబాద్ రూరల్ సీఐగా సిహెచ్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ**

**నిజామాబాద్ రూరల్, నవంబర్, 5, తెలంగాణ పత్రిక:**



నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్స్పెక్టర్ గా సిహెచ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటాం. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, వివాధస్పాద వ్యక్తులపై ప్రత్యేక నిఘ ఉంటదని చట్టాన్ని అతిక్రమించే వారెవరైనా ఉపేక్షించబోమని ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల సాధ్యమైతాయని ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

## పుల్గర్ చర్ల గ్రామంలో శ్రీ చక్ర పిరమిడ్ ప్రారంభోత్సవం

**–ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు నాగర్ల రఘునాథ్ రెడ్డి**

**వనపర్తి జిల్లా నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**





వీపనగండ్ల మండలం, పుల్గర్ చర్ల గ్రామంలో జగద్గురు ఆది శంకరాచార్య శ్రీ చక్ర పిరమిడ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు మనసుకు శాంతినిచ్చే ధ్యానం మన జీవన విధానంలో తప్పనిసరిగా భాగమవ్వాలని సూచించారు. నూతనంగా నిర్మించిన ధ్యానం పిరమిడ్‌లో రఘునాథ్ రెడ్డి స్వయంగా ధ్యానం చేసి, పిరమిడ్ శక్తి ద్వారా కలిగే ఆత్మశాంతి అనుభవాన్ని పంచుకున్నారు.

**–ధ్యాన పిరమీడ్ మాస్టారు సూచనలు, విడివిధనలు: ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస**

స్థిర సుఖాసనంలో హాయిగా కూర్చోని, చేతులు రెండు కలిపి, వ్రేళ్ళల్లో వ్రేళ్ళు పెట్టుకుని, కళ్ళు రెండు మూసుకుని, సహజంగా జరుగుతున్న ఉచ్ఛ్వాస నిశ్వాసలను గమనిస్తు ఉండాలి. ఏ విధమైన స్మరణ, ఉచ్చారణ చేయరాదు. ఆలోచనలు వస్తున్న వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేసి మళ్ళీ మళ్ళీ శ్వాస మీద ద్యాస పెడుతూ ఉంటే క్రమ క్రమంగా ఆలోచనలు లేని స్థితి కలుగుతుంది. మనసు శూన్యం అయిపోతుంది. ఇదే ధ్యాన స్థితి. ప్రతిరోజు ఎవరి వయసు ఎంత ఉంటుందో కనీసం అన్ని నిమిషాలు రోజుకు రెండు సార్లు ధ్యానం చేయాలి. ధ్యానం ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా చేయవచ్చు అన్నారు, అదే విదంగా ధ్యాన పిరమీడ్ స్థలం 150ఐ150 పిట్ల స్థలం గ్రామ పంచాయతి నుంచి కేటాయించిన ఘనత రఘునాధ్ రెడ్డి కె చెందుతుంది అన్ని టీచర్ నరసింహ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## అకాల వర్షంతో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్లో తడిసిన వరి ధాన్యం

**– రైతుల కష్టాలు మరింత పెరిగాయి**

**వనపర్తి జిల్లా, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):**



పెబ్బేరు పట్టణ కేంద్రంలో అకాల వర్షం కారణంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు నిల్వ చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. కష్టపడి పండించిన పంటను అమ్మే సమయానికి వర్షం పడటంతో రైతుల ముఖాలపై ఆందోళన స్పష్టంగా కనిపించింది. భారీ వర్షాలతో మార్కెట్ యార్డ్‌లో వరి సంచులు తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో రైతులు స్వయంగా ప్లాస్టిక్ షీట్లు, తాత్కాలిక కవర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. రైతులు మాట్లాడుతూ "ఎన్ని కష్టాలు పడి పంట పండించామో, ఇప్పుడు మార్కెట్‌లోనే తడిసి పోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండబెట్టే సదుపాయాలు కల్పించాలి, లేకపోతే మాకు భారీ నష్టం వాటిల్లుతుంది" అని వాపోయారు. మార్కెట్ యార్డ్ అధికారులు కూడా పరిస్థితిని సమీక్షించి తాత్కాలికంగా వరి సంచులపై కవర్లు వేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే వర్షం కొనసాగితే మరింత నష్టం జరగొచ్చని రైతులు భయపడుతున్నారు. రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ తడిసిన ధాన్యానికి మద్దతు ధరను యథాతథంగా ఇవ్వాలని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరుతున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రిన్సిపాల్

**–మొదటిపేజీ తరువాయి:** ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుండి విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తూ,చదువుకోవాల్సిన విద్యార్థులతో బియ్యపు బస్తాలు,పుస్తకాలు మోయిస్తూ,స్కూల్ గోడలకు,కుండీలకు,ఇనుప ప్రేములకు కలర్స్ వేయించడం, చెట్లకు నీళ్లు పోయించడం,చెత్త ఎత్తి వేయించడం,టీచర్లకి నీళ్ల బాటిల్ మోయించడం మొదలుకొని చెప్పలేని అసహ్యమైన పనులు చేయించడం ఈ ప్రిన్సిపాల్ ప్రత్యేకత.అంతే కాకుండా ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇస్టానుసారంగా సమయానికి రాకపోవడం, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా 750 మంది విద్యార్థుల జీవితాలతో కాలయాపన చేస్తున్నారు.ఉన్న ఉపాధ్యాయులు ముందస్తు సెలవులు పెట్టకుండా ఉపాధ్యాయుల సెలవుల అనుమతి సంఖ్యను మించి ఒకేసారి అందరికి సెలవులు ఇవ్వడం వల్ల విద్యార్థులకు భోదనలు లేకుండా వారి భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదం పొంచి ఉంది.అనేక మార్లు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం,క్లాసులోకి వెళ్లకుండా సెల్ ఫోన్స్ తొ కాలయాపన చేయడం,ఎఫ్ఆర్ఎస్ పేరిట రీల్స్,వీడియోస్ చూడడం, బంధువులతో విద్యార్థుల ముందే మాట్లాడడం,ఈ విషయాలను గమనించి అనేకమార్లు మండల అధికారులు,విద్యార్థుల తల్లితండ్రులు ప్రశ్నించిన మారని ప్రిన్సిపాల్ వైఖరి.అంతేకాకుండా పీఎం శ్రీ కింద వచ్చే నిధులను విద్యార్థులకు,పాఠశాలకు ఉపయోగించకుండా స్వాహ చేసిన ప్రిన్సిపాల్.అంతేకాకుండా పీఎం శ్రీ కింద వచ్చినా డబ్బులతో అందరు విద్యార్థులను ఫీల్డ్ విజిట్,టూర్లకు తీసుకొనివెళ్లాల్సిన ప్రిన్సిపాల్ ప్రతి విద్యార్థి దగ్గర 200 చొప్పున వసూలు చేసి,పేద విద్యార్థులను టూర్ కి వెళ్లనివ్వకుండా,ప్రభుత్వ సొమ్ములను కాజేయడం ఈ సార్ వారి నైజం.









**ప్రభుత్వ పాఠశాలను కూడా వ్యాపార రంగంగా మార్చిన సారు...!**

ప్రభుత్వం ఇస్తున్న ఉచిత దుస్తులను కాదని ఏదో ఆశించి పేద ఇంటర్ విద్యార్థులను బలవంతంగా ప్రైవేట్ డ్రెస్ కోడ్ పెట్టి,ఆ స్కూలు వస్త్రాలు కూడా ప్రభుత్వ స్కూల్లోనే 600 నుండి 1000 రూపాయల వరకు అమ్ముకోవడం,అంతే కాకుండా ఇంటర్ విద్యార్థులకు వచ్చిన సుమారు 2 జతల చొప్పున ప్రభుత్వ బట్టలు ఎటు వెళ్లాయో ఆ దేవుడికే ఎరుక.

**సెల్ఫ్ సెంటర్ ఉందనే సారు వారి ధీమా...?**

ఖాన్ అకాడమీ జూమ్ క్లాస్ ల పేరిట జరిగే కార్యక్రమాలను మాత్రమే చూపిస్తూ పాఠాలను భోదించకుండా కాలయాపన చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్.సెల్ఫ్ సెంటర్ ఉందనే ధీమా వల్ల,మాస్ కాపీయింగ్ చేయించడం వల్ల చదివే విద్యార్థుల్లో కూడా ఆసక్తి పోయి,తక్కువ స్థాయి విద్యార్థులు ఉన్నత మార్కులు పొంది, పై విద్యలో వారికి ఎటువంటి జ్ఞానం లేక భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.ఇది స్వయంగా పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థుల మనోవేదన.కావున ఇక్కడ ఇంటర్ ఎగ్జామ్ సెంటర్ నీ పరిశీలించి తొలగిస్తే చదువుకునే విద్యార్థులు బాగుపడుతారు, చదవని వారు చదవాలి అనే భయంలో వుంటారు అని విద్యార్థుల తల్లితండ్రుల ఆవేదన.అంతే కాకుండా ఈ పాఠశాలలో ఒకేషనల్ కోర్సు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే భోదిస్తున్నారు.వారు ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో? ఎందుకున్నారో సారు వారికే ఎరుక.ఉపాధ్యాయులు సుమారుగా 1 లక్ష వరకు నిధులు వస్తాయి,ఆ నిధులు కూడా ఎక్కడికి వెళు _న్నాయో ఆ పెరుమాళ్ళకే ఎరుక.

**స్పోర్ట్స్ నిధులు కూడా స్వాహా...!**

ఈ పాఠశాలలో సాఫ్ట్ బాల్,బేస్ బాల్, హ్యాండ్ బాల్ మొదలగు ఆటలలో రాష్ట్ర స్థాయిలో ఫిజికల్ డైరెక్టర్ శిక్షణ ఆధ్వర్యంలో ఎంపిక అయినా విద్యార్థులు ఈ పాఠశాలలో వున్నారు.పై ఆటల్లో ప్రావీణ్యం వున్న వస్తువులను కాకుండా పీఎం శ్రీ ద్వారా వచ్చిన నిధులను మిగుల్చుకోడానికి బిల్స్ పెట్టుకోడానికి,తెలియని,ప్రావీణ్యాం లేని టేబుల్ టెన్నిస్ ని కొనుగోలు చేసి,మూలకు పడేసిన దుశ్చర్యను పాఠశాలలో మనం గమనించవచ్చు.ఆట వస్తువులను శిక్షకుడి ప్రావీణ్యం లేకుండా అధికార దుర్వినియోగంతో నిరూపయోగ వస్తువులను కొనుగోలు చేసిన ఆటల పై చిన్న చూపు చూపియడం దురహంకారానికి నిదర్శనం. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులను తన ఆధీనంలో ఉంచుకోవాల్సిన ప్రిన్సిపాలే విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడం ఇష్టానుసారంగా నిధులను దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ డ్రెస్ కోడ్ కాకుండా ప్రైవేట్ డ్రెస్ కోడ్ తీసుకురావడం ఈ ప్రిన్సిపాల్ కు మాత్రమే సాధ్యం.ఇలాంటి పనులు బహుశా రాష్ట్రంలోనే ఏ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు సాధ్యం కాకపోవచ్చు.కావున ఇకనైనా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి ఘటనలపై స్పందించి విద్యాశాఖ నిధులు దుర్వినియోగం కాకుండా అలాగే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడకుండా ఉండే విధంగా ఇటువంటి ప్రిన్సిపాల్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని, ప్రిన్సిపల్ నీ సస్పెండ్ చేసి,విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యావంతులు మేధావులు కోరుతున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పేదలకు ఉచిత వస్త్రదానం అభినందనీయం

**మునగాల : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

మునగాల మండలం నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా శ్రీ కోదండ రామ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాల అనాధలు, వృద్ధులు, వికలాంగులు, పేద ప్రజలకు వస్త్ర దానం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు కోదండరామ స్వామి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహవహించగా బతుకమ్మ సినిమా హీరో విజయభాస్కర్ రెడ్డి, ఆ నలుగురు విగ్నేష్ బ్రహ్మాచారులు మూవీల నటులు భగవాన్ , సూర్యాపేట జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ వేమూరి సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... ఎలాంటి లాభాపేక్ష లేకుండా, మానవసేవే మాధవసేవ అని, ఎలాంటి స్వార్థం చూసుకోకుండా నిరుపేద ప్రజలకు, అనాధలకు, వృద్ధులకు, రోగులకు అనగారిన వర్గాలకు సేవ చేయడం ప్రశంసనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి వ్యక్తులు చరిత్రలో సజీవంగా నిలబడిపోతారని అన్నారు.



ఇలాంటి సేవా తత్పరుల వరుస క్రమంలో వేమూరి సత్యనారాయణ ముందు వరుసలో ఉంటారని వారన్నారు. వక్తగా పాల్గొన్న తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మట్టి మనుషుల విచ్చు గొంతుక వేమూరి సత్యనారాయణ అని, పల్లె మూలాల నుంచి పేదలను, అభాగ్యులను, అనాధలను, నిరాదరణకు గురైన వారిని, శారీరక రుగ్మతలకు గురైన వారిని గుర్తించి వారికి అండగా నిలబడుతూ కోదండరామ సేవా సమితి ఆధ్వర్యంలో సేవలు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. గత 15 వసంతాలుగా ఎన్నో ఆర్థిక వ్యయ ప్రయాసలకు తట్టుకొని నిలబడి ఇలాంటి మహోన్నతమైన సేవ కార్యక్రమం చేయడం ఒక యజ్ఞం లాంటిదని, రాబోయే తరాల వారు కోదండరామ సేవా సమితి కార్యక్రమాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని ఆయన అన్నారు. కేవలం వస్త్ర దానం మాత్రమే కాకుండా, అన్నదానాలు, సబ్బండ వర్ణాల వారికి రకరకాల కోణాల నుంచి ఆర్థిక చేయూతను కూడా దాతల సహకారంతో వీరు అందిస్తూ వస్తున్నారని, అందుకే కోదండ రామ సేవా సమితి, నరసింహపురం అనేక గ్రామాల్లో పేరును సంపాదించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రొడ్యూసర్ వి. మురళీధర్ రాపోలు శ్రీనివాస్ పొలి శెట్టి నరసింహారావు . వెంకటేశ్వర్లు. జల్లా జనార్ధన్ రావు. బారి లక్షుమయ్య. గుండు లక్ష్మీనారాయణ అల్లి చిన్న రామయ్య. బొమ్మ చిన్న వెంకన్న. చెర్వుపల్లి శ్రీనివాస్. కనకయ్య. బొబ్బిలి రాజా కిన్నెర వెంకటేష్ రేవూరి బాబు. వెంకయ్య. గోపి నరేష్, ఓరుగంటి ప్రభాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లెంకి భూమయ్య కళ్ళు సజీవం

**-విషాద సమయంలో మానవత్వాన్ని చాటుకున్న కుటుంబసభ్యులు**

**పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని రెసిడెంట్ టీచర్స్ కాలనీకి చెందిన అల్లెంకి సత్యనారాయణ తండ్రి అల్లేంకి భూమయ్య మంగళవారం పరమపదించగా ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకుంటూ మా తండ్రి నేత్రాలు దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే గొప్ప నిర్ణయాన్ని తీసుకొని ఈ విషయాన్నీ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకువచ్చారు. లయన్స్ క్లబ్ వారు ఈ విషయాన్నీ



వెంటనే ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్ కి సమాచారం ఇవ్వడం ద్వారా ఐ. బాల్ కలెక్షన్ టెక్నిషియన్ ప్రదీప్ వచ్చి భూమయ్య రెండు నేత్రాలను సేకరించి ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది. విషాద సమయంలో కూడా మా తండ్రి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు



చూపులేని అందులకు చూపును ప్రసాదించిన అల్లెంకి భూమయ్య కుమారులు అల్లెంకి శంకరయ్య, అల్లెంకి సత్యనారాయణ, అల్లెంకి వెంకటేశం, అల్లెంకి రాజేందర్ వారి కుటుంబసభ్యులను లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారు అభినందించారు.

## హామీలు ఏమయ్యాయి: వ్యవసాయ కార్మికుల ఆగ్రహం! జన్నారంలో భగ్గుమన్న సమస్యలు

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 5:**

జన్నారం: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (టీఏకేఎస్) ఆగ్రహం వ్యక్తం చేసింది. జన్నారం మండల కమిటీ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి కూలీల 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'తో పాటు వితంతు పింఛన్లు, బీడీ కార్మికుల జీవన భృతి సమస్యలపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సీఐటీయూ కార్యాలయంలో మగ్గిడి జయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కనికారపు అశోక్ హాజరై మాట్లాడారు. ప్రధాన అంశాలు: 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై నిలదీత: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని విస్మరించిందని కనిగరం అశోక్ విమర్శించారు. గ్రామీణ ఉపాధి కూలీలకు ప్రతి జాబ్ కార్డుకు ఏటా రూ. 12,000 ఇస్తామని




ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క గ్రామంలోనూ ఈ పథకాన్ని అమలు చేయలేదన్నారు. తక్షణమే ఈ మొత్తాన్ని కూలీల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లుగా పెండింగ్‌లో వితంతు పింఛన్లు: మండలంలో భర్తలను కోల్పోయిన 100 మందికి పైగా మహిళలు దాదాపు పది సంవత్సరాలుగా వితంతు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేచి చూస్తున్న లబ్ధిదారులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీడీ కార్మికులకు జీవన భృతి మంజూరు చేయాలి: 2014 కటాఫ్ డేట్‌కు పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు జీవన భృతి (పెన్షన్లు) ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని, అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్ట పరిహారం తక్షణమే ఇవ్వాలి: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫానుల వల్ల దెబ్బతిన్న పత్తి, వరి, కూరగాయల పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని టీఏకేఎస్ డిమాండ్ చేసింది. ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలు చేస్తామని సంఘం నాయకులు ప్రకటించారు. ఈ సమావేశంలో కోడిపెల్లి అంజన్న, రాజన్న సహా పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడు పి గంగాధర్ గౌడ్ పై బోధన్ టౌన్ లో ఫిర్యాదు సిఐ వెంకటనారాయణకు ఇవ్వడం జరిగింది

**తెలంగాణ పత్రిక బోధన్ నవంబర్. 5.**

నిజామాబాద్ జిల్లా బోధన్ కొట్టడానికి చెందిన అమృతం సాయ గౌడ్ అనే వ్యక్తి లక్ష్మీ నగర్ కాలనీ రాకసిపెట్ లో నివాసం ఉంటున్నాడు. అయితే మొదటి సొసైటీ సి ఎస్ పి అధ్యక్షుడు. గంగాధర్ గౌడ్ సాయగౌడ్ ని గౌడ్ నిచంపుతానని బెదిరించడం జరుగుతుంది ఇట్టి విషయంపై ఫిర్యాదు చేయడం జరిగింది రెండుసార్లు ఈ వ్యక్తి రెండవ సొసైటీ ఏర్పాటు సంబంధించిన పలు విషయాలపై రెండవ సొసైటీ ఏర్పాటుకు లీజుకు ఇచ్చిన ఈత చెట్లను తిరిగి




Telangana State Police Department
Reception Centre Acknowledgement

తీసుకోవాలని గంగాధర్ గౌడ్, సాయి గౌడ్ పై ఒత్తిడి తేవడంతో వివిధ విభేదాల ఏర్పడడం వలన సాయి గాడు రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. రెండవ సొసైటీ ఏర్పడుటకు గంగాధర్ గాడు అడ్డుపడుతు టంకం కలిగిస్తూ ఉన్నాడని రెండవ సొసైటీలో ఉన్న గీత కార్మికుల ఉపాధి పై దెబ్బతీయాలని భావనతో రెండవ సొసైటీ ఏర్పాటుకు ప్రభుత్వం లైసెన్స్ ఇవ్వకుండా అడ్డుపడుతూ పలు రకాలుగా సమస్యలు కలిగిస్తున్నాడని గంగాధర్ గౌడ్ పై మంగళవారం రోజున సాయి గౌడ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# పుల్గర్ చర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**వనపర్తి జిల్లా నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**

వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో బుధవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ "పేదోడి సొంత ఇల్లు కల నిజం కానుందన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి అర్హుడికి సొంత ఇల్లు అందేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. భూమి పూజలో పంచాయతీ సెక్రటరీ, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 5 తెలంగాణ పత్రిక:**

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, మ్యాన్హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉండేలా చూడాలని, హెవీ వెకిల్స్ వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని, రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యక్షులు మల్లేష్ గౌడ్, దాస్, మురళీ చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి లో పద్మశాలియుల అన్నదాన సత్రకమిటీ సమావేశం



**మఠంపల్లి, నవంబర్ 5(తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం సముదాయం లో ఉన్న శ్రీ భక్త మార్కెండేయ అఖిల భారత పద్మశాలియుల అన్నదాన సత్ర కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి సత్రములో నిత్య అన్నదాన ఏర్పాటు చేయుటకు కమిటీ నిర్ణయం తీసుకున్నారు. సత్ర కమిటీ అధ్యక్షులు చిన్న వీరమల్లు అధ్యక్షుతన జరిగిన ఈసమావేశం ఏకగ్రీవంగా ఈ తీర్మానం ఆమోదం పొందటం జరిగింది.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 05**

కథలాపూర్ మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆర్మూర్ పట్టణానికి చెందిన సిద్దూ అను అతనికి చెందిన లారీ ను పోలీసు వారు పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.



## రోడ్లపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- రోడ్డు అవగాహన సదస్సులో ఎస్సై కృష్ణదేవ**




**ఊరుకొండ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో ఎస్సై కృష్ణదేవ మరియు సిబ్బంది కలిసి రోడ్డు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృశ్య బుధవారం రోజు ఊరుకొండ మండల కేంద్రంలో ప్రజలకు రోడ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్సై వివరించారు. రోడ్లపై ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తాము ఇంటికి సురక్షితంగా వెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు. అలాగే ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దని హెచ్చరించారు.

## ఆమె నేత్రాలు సజీవం

**ఓదెల నవంబర్ 05(తెలంగాణ పత్రిక)**



మృతరాలు బుద్దే కనకమ్మ నేత్రాలు సజీవం తను చనిపోయిన తన నేత్రాలు సజీవంగా ఉంచిన వైద్యులు వివరాలకు వెళ్తే ఓదెల గ్రామానికి చెందినచెందిన బుద్ధి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయంపై సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు నేత్రదానం చేసేందుకు కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆమె నేత్రాలను టెక్నీషియన్ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ గాజుల సతీష్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్ హై బ్యాంకు పంపారు అనంతరం సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు భీష్మ చారి మాట్లాడుతూ మృతురాలు నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబం .. అభినందనలు తెలిపారు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు. తోపాటు కుటుంబ సభ్యులను అభినందించారు.

## లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి



పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీ.లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి వారి మొక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ తరపున దాసరి మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఆలయ అర్చకులు దాసరి ని ఆశీర్వదించి,వారి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు,మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్,మాజీ ఎంపీటీసీ బి.ఆర్.ఎస్.వి.జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్,సదయ్య, గ్రామ ప్రజలు,బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో కార్తీక పౌర్ణమి శోభ

ఓదెల నవంబర్ 05(తెలంగాణ పత్రిక)



ప్రముఖ శైవక్షేత్రం ఓదెల భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయానికి భక్తులు బారులు తీరారు. మల్లన్న ఆలయంలో కార్తీక మాసం శోభ : ప్రముఖ శైవక్షేత్రం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం బుధవారం భక్తులతో బారులు తీరారు బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయానికి భక్తులు భారీగా చేరుకొన కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులు సీతారాముల వారి దర్శనం మరియు బంగారు పోచమ్మ నల్ల పోచమ్మ దర్శించుకున్నారు. ఆలయ ఈవో బి సదయ్య ,ఆలయ సిబ్బంది,అర్చకులు,ఓగ్గ పూజారులు భక్తులకు సేవలందిచారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

భిక్నూర్ నవంబర్ 05 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు తెలియజేయడం జరిగింది, అధికారులు డీసీఓ రామ్మోహన్ రావు, మాట్లాడుతూ వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని సొసైటీ చైర్మన్ గంగల భూమయ్యకు తెలియజేశారు,భిక్కనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, అనంతరం ఆయన రామ్మోహన్ రావు మాట్లాడుతూ వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. వివరాలను తప్పనిసరిగా ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి రమేష్, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, సీఈఓ, రాజు, కంప్యూటర్ ఆపరేటర్ పసుల రవి, సొసైటీ సిబ్బంది బాసం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు



భిక్నూర్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద, ఎస్సై ఆంజనేయులు ,ప్రొఫెషనరీ ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు, వాహనాలపై పెండింగ్లో ఉన్న చాలాన్లను చెల్లించాలని ఎస్సై నరేందర్ తెలియజేశారు, ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలన్నారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని వివరించారు, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు, మైనర్ పిల్లలకు వాహనం ఇయవద్దని ఇచ్చినచో వారిపై కఠినమైన శిక్షలు ఉంటాయని ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు.

# హైందవవీరుల ప్రాణత్యాగాలతోనే అయోధ్యలో భవ్యమందిరం

**-కొఠారి సోదరుల ఆశయాలతో పనిచేయాలి**

**-విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం**

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)





అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరగాలనే సంకల్పంతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ ప్రస్థానం సాగించిన రాజేంద్ర కొఠారి,శరత్ కొఠారి సోదరుల ఆశయాలతో బజరంగదళ్ కార్యకర్తలు ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు. వారి బలిదానాలను పురస్కరించుకొని బుధవారం హుతాత్మా దివాస్ చేపట్టారు. ఈ సందర్భంగా 15మంది బజరంగదళ్ కార్యకర్తలు బ్లడ్ గ్రూపింగ్ (రక్తనమూనాలు) చేయించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ, అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని అడ్డుకోవడానికి అప్పటి సమాజవాది పార్టీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ కరసేవకులను చిత్రహింసలకు గురిచేశాడని, అనధికారిక కట్టడాలపై కాషాయ జెండాను పాతిన కొఠారి సోదరులను అత్యంత దారుణంగా కాల్చి చంపించినాడని గుర్తు చేశారు. వారి ప్రాణత్యాగాల ఫలితంగా నేడు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ కలను సాకారం చేసుకున్నట్లు సత్యం తెలిపారు. అదేవిధంగా ఆపదలో రక్తం అవసరమున్న వారికి బజరంగదళ్ కార్యకర్తలు రక్తందాతలుగా సేవలందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగదళ్ జిల్లా సహసంయోజకులు భూతగడ్డ రాజ్ కుమార్,జుంజుపల్లి దిలీప్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సత్సంగ ప్రముఖ బొమ్మకంటి రవికుమార్,గిన్నె సతీష్, సాయికుమార్,మణి,చింటూ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పొత్క పల్లి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకంలో చేర్చాలి శనిగరపు రమేష్

ఓదెల నవంబర్ 05(తెలంగాణ పత్రిక)



నవాబ్ కాలం నాటి పోత్కపల్లి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకంలో చేర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు. శనిగర రమేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. నిజాం నవాబు ప్రభుత్వం ఉన్నప్పటినుండి ఈ రైల్వే స్టేషన్ ఉన్నదని. అప్పుడు చాలా బండ్లు బొగ్గు ద్వారానే నడిచేవని ఆ బొగ్గును కూడా ఇక్కడే ఇంజన్లు నింపుకునేవారని అదేవిధంగా ఎక్కడలేని విధంగా ఈ రైల్వే స్టేషన్ లోనే నీళ్లు కూడా ప్రతి రైలు ఇంజన్లు నింపుకునేదని ఆ కాలంలో ఇక్కడ లోడింగ్ ఆన్ లోడింగ్ పాయింట్ ఉండి అనేక రకముల సరుకులు ఎగుమతి దిగుమతులు జరిగేవి.. ఈ రైల్వే స్టేషన్ నుండి నాగపూర్ కి మిర్చి ఎగుమతి జరిగేది అని. మరియు బొగ్గు తో నడిచే ఇంజన్ కు నీటి వసతి కలిగి ఉండేది. జమ్మికుంట మరియు పెద్దపల్లి స్టేషన్లో కూడా ఈ సౌకర్యం లేకుండే..పొత్క పల్లి రైల్వే స్టేషన్ దాదాపు 30 గ్రామాలకు అనుకూలంగా ఉంది. వీణవంక మండల ప్రజలు కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు సుల్తానాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలు పొత్కపల్లి నుండి రాకపోకలు సాగిస్తుంటారు..వారంలో రెండు రోజులు నడిచే దేవాలయం పేరు చెప్పి ఈ రైల్వే స్టేషన్ ను నిర్వీర్యం చేస్తామంటే ఉరుకునే ప్రసక్తే లేదు రైల్వే అధికారులు గతాన్ని ఆలోచించి భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సమగ్ర విచారణ జరిపి ఈ రైల్వేస్టేషన్ ను అమృత్ భారత్ పథకం చేర్చి స్టేషన్ ను అభివృద్ధి చేయాలని ఈ రైల్వే స్టేషన్ సమీపంలోనే పోలీస్ స్టేషన్ జాతీయ బ్యాంకులు సింగిల్ విండో బ్యాంక్ గోదాం పోస్టాఫీస్ అనేక గ్రామాలకు రహదారులు అన్ని సౌకర్యాలు కలవు కనుక తప్పకుండా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి రైల్ స్టేషన్ ను సందర్శించి పొత్కపల్లి రైల్వేస్టేషన్ ను అభివృద్ధి చేయాలని పోత్క పల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...

# దేవునిపల్లిలో శ్రీ.లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం







పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి గ్రామంలో శ్రీ.లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కార్తిక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. మంగళ వాయిద్యాల నినాదాలు, వేదమంత్రాల ధ్వనులతో దేవాలయ పరిసరాలు పుణ్యమయ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. స్వామివారికి పూర్వాహ్నం ప్రత్యేక పూజలు అభిషేకాలు,హోమాలు, అలంకరణలు జరిపి ఘనంగా నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లు దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆనందభాష్పాలతో గడిపారు "జై నరసింహా" "గోవిందా గోవిందా" అనే నినాదాలతో భక్తులు మారు మ్రోగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సంవత్సరం కనివిని ఎరుగని రీతిలో భక్తులు రావడంతో జాతర ప్రాంగణము కిక్కరిచింది. కార్తిక పౌర్ణమి రోజున జరిగే ఈ వేడుకకు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ సిఐలు ప్రవీణ్ కుమార్ అనిల్ కుమార్ ఎస్సైలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సమీప గ్రామాల నుంచీ,పట్టణాల నుంచీ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

# పెద్దపల్లి ఐ.టి.ఐ కళాశాల అభివృద్ధి పనులకు రూ.1 కోటి నిధులు మంజూరు

**-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు,నాయకులు**

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్ కళాశాలలో హైమాక్స్ లైట్స్,టాయిలెట్స్, డ్రైనేజీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కోసం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు కు ప్రభుత్వం తరుపున రూ1 కోటి రూపాయల నిధులను మంజూరు చేపించినందుకు వాకర్స్ అసోసియేషన్ వారు పట్టణ ప్రజానీకం ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా పేల్చి మిఠాయిలు అందజేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఐ. టి.ఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్ హైమ్యాక్స్, లైట్లు,టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ ఇతర అభివృద్ధి పనులకు రూ. 1 కోటి నిధులను మంజూరు చేపించడం గొప్ప విషయమని అన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావు నేతృత్వంలో పెద్దపల్లి పట్టణం నియోజకవర్గ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని వారు కొనియాడారు. అడిగిన వెంటనే ఐ.టి.ఐ కళాశాలను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేకు వారందరు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు,మాజీ కౌన్సిలర్లు,పెద్దపల్లి పట్టణ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ శ్రీ చక్రేశ్వర ఆలయ చైర్మన్ హరికాంత్ చారి ఆధ్వర్యంలో లక్ష దీపాలుగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకగా

**-బోధన్ శివాలయంలో భక్తుల రద్దీ**

**- ఆలయ లక్ష దీపాలతో కాంతుల మయంగా మారిన ఆలయ ప్రాంగణం భక్తుల జాతర.**

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 5.



బోధన్ పట్టణంలో శ్రీ చక్రేశ్వర శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలతో నిండిపోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ అర్చకులు శివలింగానికి ప్రత్యేక పూజలు, పునస్కారాలు అభిషేకాలు, నిర్వహించి నైవేద్యాలు స్వామివారికి సమర్పించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయ పరిసరాల్లో భక్తులు కిటకిట లాడినారు. భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణ అంతా కార్తీక లక్ష దీపాలతో కాంతుల మయమైంది. భక్తులు ఆలయ ఆవరణలో దీపాలను వెలిగించి, స్వామివారి కటాక్షం కు కృప పాత్రులైనారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ శివాలయ కమిటీ చైర్మన్ హరి కాంత్ చారి ఆధ్వర్యంలో నేతృత్వంలో సమగ్ర ఏర్పాట్లు చేశారు. భక్తులకు మంచినీటి సదుపాయం, పార్కింగ్ సౌకర్యం, వంటి సేవలను సక్రమంగా నిర్వహించారుస్వామివారి ఆలయంలో కార్తిక దీపాలు కాంతి వెదజల్లుతూ వేడుకలు భక్తులు మరింత వైభవంగా జరుగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ పంతులు మహేష్ పంతులు, అర్చకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి కమిటీ సభ్యులు, మహిళలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర సంకేతాలు అవుదాం

**సిపిఐ, వివిధ పార్టీల నుండి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరికలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలి**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం**



తెలంగాణ పత్రిక/దమ్మపేట(నవంబర్ 05):

దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా సుధాపల్లి, పాత చీపురుగూడెం, లంకలపల్లి, ఎర్రగుంపు గ్రామాలకు చెందిన కూరం ప్రసాద్, కొరస వెంకటేశ్వరావు, కొరస నాగమణి, సోడెం వెంకటేశ్వరరావు, వగ్గేల రాజులు, పొట్ట నాగేశ్వరావు, వగ్గేల ప్రసాద్, సోడెం నాగేశ్వరరావు, వగ్గేల నరేష్ ల నాయకత్వంలో 50 కుటుంబాలు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ లో చేరడం జరిగింది. వీరందరికీ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రజల కోసం, ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో తమ ప్రాణాలర్పించారని అన్నారు. భారతదేశంలో వర్గ పీడన దోపిడీ కుల వ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక, రాజకీయ, అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, ఏనుగు అప్పయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, కాచినపల్లి అమరవీరులు కామ్రేడ్ పొట్ల నరసయ్య, పూనేం లింగన్న, దొరన్న, బాటన్నలు ప్రజలను ఉద్యమ శీలురుగా తీర్చిదిద్ది ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది ముందుకు నడిపించారన్నారు. ఎందరో అమరవీరుల వారసత్వాన్ని కొనసాగించడమే వారికి నిజమైన నివాళులని అన్నారు. 1976లో ఎమర్జెన్సీ కాలంలో అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ పేరిట ఎంతోమంది నాయకులను హత్యలు చేసిందని అన్నారు. దమ్మపేట మండల ప్రాంతంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజా పోరాటాలకు ఆకర్షితులై వీరందరూ పార్టీలో చేరడం జరిగిందని, వారి సమస్యల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అర్హులైన అందరికీ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ళను పేదలందరికీ ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి అని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని అన్నారు. మండలంలోని గ్రామాల నుండి 50 కుటుంబాలు పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు. వారందరూ పార్టీ కుటుంబ సభ్యులు అని వారికి ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ ముందుండి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు. నియంతృత్వ పాలక పార్టీల విధి విధానాలు నచ్చక వచ్చిన పేద ప్రజలకు విప్లవ పార్టీ అండగా ఉంటుందని, నమ్మి వచ్చిన ప్రజలకి విప్లవ అభినందనలు తెలియజేశారు. దమ్మపేట మండలంలో పార్టీ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పడాలని వారిని కోరారు. రాష్ట్రంలో పాలక పార్టీలు చేస్తున్న అన్యాయాలపై, అక్రమాలపై మాస్ లైన్ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, తోడం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, పందూరి వీరబాబు, తాము రాముడు, కుంజా కాంతారావు, కేసరి వెంకటేష్, కొండ్రు లక్ష్మి, గంగాధర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం



**-అధ్యక్షురాలిగా బందెల లలితకుమారి**

**-కార్యదర్శిగా షేక్ చాంద్ బీ లు ఎన్నిక.**

నవంబర్ 4 మధిర (తెలంగాణ పత్రిక)

మధిర నియోజకవర్గం స్థాయి ఐదు మండలాల ఇందిరా మహిళా డైరీ (ఐఎండి) ఎన్నికలు ఏకగ్రీవం అయినాయి అని ఎన్నికల అధికారి అవదాని శ్రీనివాస్ తెలియజేసారు. ఈ ఎన్నికల పాలకవర్గం లో బందెల లలితకుమారి (చింతకాని మండలం, లింగం వీరమ్మ, షేక్ చాంద్ బీ (బోనకల్ మండలం), గూడ ఎల్లారేశ్వరి, కంటెపూడి అన్నపూర్ణ, కనపర్తి శారదా, శీలం రేణుక, అంగోత్ వెంకట రమణ, ఎలగలా సీతా మహాలక్ష్మి (09) ని బోర్డు అఫ్ డైరెక్టర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మధిర ఐఎమ్ డి ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలిగా బందెల లలిత కుమారిని, కార్యదర్శిగా షేక్ చాంద్ బీ ని డైరెక్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నియోజక వర్గం లోని స్వయం సహాయక సంఘ ఇందిరా మహిళా డైరీ సభ్యుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు పాడి గేదెలను లక్షా 60 వేల సబ్సిడీతో బ్యాంకు లోన్ ద్వారా 40 వేల లోన్ తో నాణ్యమైన పాడిగేదెలను కొనుగోలు చేపించి అందరి



కుటుంబాలలో జీవనోపాధులు పెంచి మహిళల్ని లక్షాదికారుల్ని చేయాలనే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కలల ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిఆర్డిఓ అధికారుల సహకారంతో ముందుకు తీసుకెళతామని ఐకేపి - పశు సంవర్ధక శాఖ వారందరిని సమన్వయంతో కలుపుకొని పారదర్శకంగా పనులు చేస్తామని పాల శీతలీకరణ కేంద్రాలలో (బీ ఎమ్ సియు), పొడర్ ప్లాట్స్ ల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో ఐఎమ్ డి పర్షన్ ఇంచార్జి బీ కొండల్ రావు, ఐకేపీఐఎమ్ డిపిపి ఎమ్, జె.లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం...అన్నదాతకు అపార నష్టం

**-కల్లాల్లోనే తడిసి ముద్దయిన ధాన్యం**

**-వరి పంటకూ తీరని నష్టం...లబోదిబోమంటున్న అన్నదాతలు..**

**-రైతాంగాని ఆదుకోవాలి**

**-రైతు సంఘం నేత మాదుగుల కర్ణాకర్ రెడ్డి**

రంగారెడ్డి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):-

జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచింది.భారీ వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలుకాగా అపార నష్టం వాటిల్లింది.ఓ వైపు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి,రైతుల నుంచి ధాన్యం



సేకరిస్తున్నా,వరుణుడి భారి నుంచి రైతు తప్పించుకో లేకపోయాడు.జిల్లాలో దాదాపుగా వరి కోతలు కాకముందే వరిచేను లోనే ధాన్యం నెలరాలింది.ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. చేతిక వచ్చిన పంట నీళ్లపాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీతం కారణంగా నీటిపాలుకాగా,రైతులకు కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించింది.దిగుబడి వచ్చినా చేతికిరాని పంట చేను కోసే సమయానికి వర్షం కారణంగా పంట దెబ్బతిన్నాయి.అకాల వర్షాల పట్ల దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించడానికి వ్యవసాయ అధికారులు రాకపోవడం దురదృష్టకరమని రైతు సంఘం నేత మాదుగుల కర్ణాకర్ రెడ్డి మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.

# గ్రామ పంచాయతీల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు మాయం

కామారెడ్డి టౌన్, నవంబర్ 5 ( తెలంగాణ పత్రిక )

కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ నార్త్ జోన్ ఇంచార్జ్ కరీమొద్దీన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామ పంచాయతీలలో సమాచార హక్కు చట్టం - 2005 అధికారుల వివరాలతో కూడిన బోర్డులు కనిపించడం లేదు. దీని వల్ల తమకు కావాల్సిన సమాచారాన్ని తెలుసుకోవాలని అనుకుంటున్న సామాన్య పౌరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చట్టం అమలుపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.

**పౌరులకు అందని సమాచారం**

సమాచార హక్కు చట్టం, ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచడానికి ఉద్దేశించబడింది. ఈ చట్టం ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ కార్యాలయంలోని పౌర సమాచార అధికారి , సహాయ పౌర సమాచార అధికారి, అప్పీలేట్ అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నంబర్లను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాలి. ముఖ్యంగా గ్రామ పంచాయతీ స్థాయిలో, గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి ఈ సమాచారం ఎంతో కీలకం. అయినప్పటికీ, కామారెడ్డి జిల్లాలోని చాలా గ్రామ పంచాయతీల్లో ఈ బోర్డులు లేకపోవడం లేదా ఉన్నా వాటిపై పాత అధికారుల పేర్లు ఉండటం గమనార్హం. ఎల్లారెడ్డి, భిక్కనూరు,బీబీపేట్, గాంధారి వంటి కొన్ని ప్రాంతాల్లో కార్యాలయంలోనూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ బోర్డుల ఏర్పాటు కోసం ఆర్ టి ఐ ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**-అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్ టి ఐ బోర్డులు ఏర్పాటు చేయాలని, బదిలీ అయిన వెంటనే కొత్త అధికారుల పేర్లను మార్చాలని జిల్లా కలెక్టర్ సైతం గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామ స్థాయిలో క్షేత్రస్థాయిలో ఈ ఆదేశాలు అమలు కావడం లేదని తెలుస్తోంది. సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం వంటిది. గ్రామ పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు కావాల్సిన సమాచారం తెలుసుకునే హక్కును ఇది కల్పిస్తుంది. కానీ, గ్రామ పంచాయతీలలో అధికారుల వివరాలే తెలియకపోతే, సామాన్యుడు సమాచారాన్ని ఎలా పొందగలడు?" అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ ప్రతినిధులు కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ నార్త్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ ప్రశ్నిస్తున్నారు.

**-తక్షణ చర్యలు అవసరం**

జిల్లా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, తక్షణమే జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో సమాచార హక్కు చట్టం అధికారుల పూర్తి వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ లైట్స్ కోరుతోంది. చట్టం స్ఫూర్తిని నిలబెట్టడానికి, ప్రభుత్వ కార్యకలాపాల్లో జవాబుదారీతనాన్ని పెంచడానికి ఈ చర్యలు అత్యంత అవసరం.

# వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయల విరాళం



వేములవాడ, నవంబర్, 5, తెలంగాణ పత్రిక.

హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీవోఎస్) కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ మాలతి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్ కి ఈ విరాళాన్ని అందజేశారు.వారి వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చ్ ప్రారంభ ఆరాధనలో

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక:



నాచారం లో నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద చర్చి ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు తను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను అని ఆయన అన్నారు.

## గురునానక్ జయంతి వేడుకల్లో

# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, నవంబర్, 5, తెలంగాణ పత్రిక.

గురు నానక్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ లో గురు నానక్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ - వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని గురు నానక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సర్వ మత సౌహార్దం, సేవాభావం, సమానత్వం వంటి విలువలను బోధించిన శ్రీ గురు నానక్ దేవ్ జీ ఉపదేశాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని,గురు నానక్ జీ బోధనలు సమాజం అభివృద్ధికి మార్గదర్శకాలు" అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## శ్రీ గాయత్రీ ఆశ్రమములో ఉచిత ఆయుర్వేద క్యాంపు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(నవంబర్ 05):



దమ్మపేట మండల కేంద్రంలో గల శ్రీ గాయత్రి ఆశ్రమం నందు గురువారము ఉదయం 10 గంటల నుండి ఆయుర్వేద డాక్టర్ హేమంత్ కుమార్ అందుబాటులో ఉంటారని కావున దమ్మపేట మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని, ఇచ్చే మందులు అందుబాటులో తక్కువ ధర కల్గి ఉంటాయి అని ఆసక్తి గలవారు ఉదయం 9 గంటలకు టోకెన్ తీసుకోని డాక్టర్ తో వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని ఆశ్రమ నిర్వాహకులు ప్రేమ్ సుస్థిర్ మూర్తి జీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కి శుభ్రతను పరిశీలించిన దొడ్డా భాస్కరరావు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(నవంబర్ 05):



గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీటిని అందిస్తున్నారా లేదా అని మొద్దులగూడెం గ్రామంలో గల వాటర్ ట్యాంక్ ను బుధవారం ఎక్కి పరిశీలించిన దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ భాస్కరరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిశుభ్ర నీటిని సరఫరా చేస్తే సహించేది లేదు అని ఆపరేటర్ కు తెలియజేశారు. నీరు నిల్వ చేసే ట్యాంకుల శుభ్రత పై నిర్లక్ష్యంగా వహిస్తే డయేరియా రోగాల బారిన ప్రజలు పడతారు అన్నారు. మంచినీటి పైపుల్లో వ్యర్థాలు ఉన్నాయా లేవని పరీక్షించాలని, ట్యాంక్ శుభ్రం చేసిన తేదీని లాగ్ బుక్ లో విధిగా వ్రాయించాలి అన్నారు. ట్యాంకు శుభ్రం చేసినట్లు అంగన్వాడీ వర్కరు, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రటరీల పర్యవేక్షణ ఉండాలి అన్నారు. తాగునీటి విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భాస్కరరావు సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


# మాజీ ఎమ్మెల్యే చందర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు

**–కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు**

**కోదాడ : నవంబర్ 05 (తెలంగాణ పత్రిక )**



కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు జన్మదిన సందర్భంగా బుధవారం వారి నివాసంలో శుభాకాంక్షలు తెలియజేసిన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని జరుపుకోవాలని అన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ లో అఖండ హరినామ సంకీర్తనపరులు 25 మందికి మరియు అన్నం శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**(తెలంగాణ పత్రిక నవంబర్ 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఖమ్మం : కార్తీక పౌర్ణమి పర్వదినము అన్నం శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర భక్తమండలి సమాజం శ్రీ మాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం అధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా అఖండ హరినామ సంకీర్తనపరులు 25 మందిని మరియు అన్నం శ్రీనివాసరావును ఘన సన్మానించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా , పోతుగంటి వెంకటేశ్వర్లు , ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో మంత్రి జూపల్లి కృష్ణా రావు తో కలిసి పాల్గొన్న తుంగతుర్తి రవి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 5. తెలంగాణ పత్రిక**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయంకోసం కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్ర కొనసాగుతోంది ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొని, ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ మంత్రి జూపల్లి కృష్ణా రావు తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ గౌడ్, పఠాన్, సుధాకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ నాయకుడిని పరామర్శించిన బలరాం జాదవ్



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి–తెలంగాణ పత్రిక–05 :–**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని తలమడుగు మండలం బీసీ సంఘం అధ్యక్షులు, రవికాంత్ యాదవ్ గారికి ప్రమాదం వల్ల గాయాలు అయ్యాయనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఇందుప్రియ

**కామారెడ్డి ,నవంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డివిజన్ ఇంచార్జ రేణుక చౌదరి ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా బుధవారంజూబ్లీహిల్స్ వెంగాల్ రావు నగర్ డివిజన్ లో, కళ్యాణ్ నగర్, వికాస్ నగర్ లో విస్తృత ప్రచారం చేపడుతున్నారు ప్రచారంలో పాల్గొంటూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని చెప్పారు ఈ కార్యక్రమంలో, సత్తుపల్లి శాసనసభ్యులు,రంగమొయ్ దయానంద్,గద్వాల మాజీ జడ్పీచైర్మన్ సరిత, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని,వెంగాల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.తేజ టీం సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**–కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా**

**(తెలంగాణ పత్రిక నవంబర్ 5 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**



హైదరాబాద్:లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం..కొల్లూరు డబల్ బెడ్రుమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని.. ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**–మెగా హెల్త్ క్యాంప్ ను కళ్లద్దాల పంపిణీ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 5 తెలంగాణ పత్రిక**






బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేర్డం భాస్కర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పెద్ద భాస్కర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుక నగర్ లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు లో పాల్గొని కళ్ళ అద్దాలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ సోదరులకు నమస్కారములు

**–శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజు గారి ఆధ్వర్యంలో.......**

**. తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్ 5.**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కార్యక్రమంలో భాగంగా ప్రయాగ్ రాజ్, త్రివేణి సంగమం వద్ద, సెక్టార్ నెంబర్ 5 రోడ్ నెంబర్ 15 వద్ద శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున కుంభమేళాలో మహా పుణ్య స్నానాలకు విచ్చేసే వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాదిమంది భక్తులకు శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున ఉచిత అల్పాహార సేవ ( ఇడ్లీ సాంబార్ చట్నీ ) జనవరి 6 నుండి ఫిబ్రవరి 14 వరకు 41 రోజుల పాటు ఉచితంగా అందజేయడం జరిగింది. అద్భుతమైన ఈ సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు లండన్ కేంద్రంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు గారికి గోల్డ్ మెడల్ మరియు అవార్డును ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ గారు, తెలంగాణ కోఆర్డినేటర్ శ్రీ వాల్గొట్ రాజుగార్లు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో అందజేశారని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి గారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చిన సమస్త మానవాళికి ఉచిత అల్పాహార సేవ అందించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సేవా దృక్పథంతో, ప్రేమ పూర్వకంగా ఎంతో రుచికరమైనటువంటి అల్పాహారాన్ని సమస్త భక్తుల సహాయ సహకారాలతో అందించి..... ఇంత గొప్ప ఆశ్రమాన్ని నిర్మించి అనేకమైన ఆధ్యాత్మిక సామాజిక సేవలు చేస్తున్న రాములు మహారాజు గారికి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ గారు ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ రాముల మహారాజు గారికి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ అవార్డు గోల్డ్ మెడల్ అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని , ఇంత గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న రాములు మహా రాజు గారికి ఈ అవార్డులు అందజేయడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, వాల్గొట్ రాజుగార్లు ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాములు మహారాజు గారు అర్ధరాత్రి దీక్ష విరమించిన ఈ సందర్భంలో అవార్డును అందజేయడం జరిగిందని సాయి కృష్ణారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణదాస్ మహారాజు గారు, ఆశ్రమ కమిటీ సభ్యులు బంగారు సాయి రెడ్డి, సాంబయ్య వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఒడియా కమ్యూనిటీ ఆధ్వర్యం లో ఘనంగా వాసుదేవ్జీయేవ్ పూజా మహోత్సవం

**–పూజలో పాల్గొన్న రవికుమార్ యాదవ్, మహేష్ యాదవ్,**

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 05.**







ఆ జగన్నాథుడు ఒడియా కమ్యూనిటీ సహా మన అందరి కుటుంబాలకు ఆనందం, ఆరోగ్యం, ఐక్యత, జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నాను.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు మాదాపూర్ డివిజన్, కొండాపూర్ ఆర్టీవో కార్యాలయం ప్రక్కన ఒడియా కమ్యూనిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించిన వాసుదేవ్జీయేవ్ పూజా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంస్కృతి సంప్రదాయాలకు గుర్తుగా నిర్వహిస్తున్న శ్రీ వాసుదేవ పూజకు నన్ను పిలవడం ఆనందంగా ఉందని, ఆ వాసుదేవుడు సమస్త జగత్తుకు ఆధారం అని, ప్రతి హృదయంలో ఉన్న మన పరమాత్ముడని, కమ్యూనిటీ వాసులందరూ అందరూ కలిసి కట్టుగా పూజలు చేయడం , అన్నదానం నిర్వహించడం ఐక్యతకు నిదర్శనమన్నారు,మన భాషలు , సంస్కృతులు వేరు కావచ్చు కానీ దైవభక్తి ఒకటేనని, ఆ జగన్నాథుడు ఒడియా కమ్యూనిటీ సహా మన అందరి కుటుంబాలకు ఆనందం, ఆరోగ్యం, ఐక్యత, జ్ఞానం ప్రసాదించాలని అలాగే మీ ఒడియా కమ్యూనిటీ వాసులకు ఎలాంటి సమస్య వచ్చిన మీకు అండగా నేను ఉన్నా, భారతీయ జనతా పార్టీ ఉంది అని గుర్తుంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, లక్ష్మణ్ దాస్, హరహర మధులాల్ అశ్విన్ కుమార్ ,రాజ్ కిషోర్ మరియు భారీ సంఖ్యలో ఒడియా కమ్యూనిటీ వాసులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి





**కామారెడ్డి ,నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాబాన్సువాడ నియోజకవర్గ కేంద్రం లో బుధవారం కల్కి చెరువులో వదిలారు. 25,549 (80 నుండి 100 మీ.మీ) చేప పిల్లలను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెరువుల ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పథకాలు సక్రమముగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు . చెరువులు మధ్య దళారులకు ఇవ్వకుండా సహకార సంఘాల సభ్యులు మాత్రమే చేపలు పెట్టుబడి చేసుకొని మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్, విక్టర్, డిప్యూటి కలెక్టర్ రవితేజ, జిల్లా మత్స్య శాఖ అధికారి, పి. శ్రీపతి, మత్స్య అభివృద్ధి అధికారి, నిజాం సాగర్ కే.డోలిసింగ్, మత్స్య క్షేత్ర అధికారి ఏ.ప్రవీణ, మత్స్య శాఖ సహాయకులు, సురేష్, జయరాం , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సత్య నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, పసుపుల సాయిలు, ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యకులు పల్లి కొండ సాయిబాబా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# నల్ల నరసింహులు ఆశయ సాధన తో ముందుకెళ్లాలి







-రాజ్యాధికారం కోసం బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి

-మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు

దేవరుప్పుల, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు ఆశయ సాధన తో ముందుకెళ్లాలని మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింగరావు పిలుపునిచ్చారు. బుధవారం నల్ల నరసింహులు 32వ వర్ధంతిని పురస్కరించుకొని జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో మన ఆలోచన సాధన సమితి (మాస్)ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల వెంకట యాదవ్ అధ్యక్షతన ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్ల నరసింహులు స్మారక స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో జరిగిన నల్ల నరసింహులు వర్ధంతి సభలో ఆయన ప్రసంగిస్తూ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు కీలక భూమిక పోషించి దేశముక్ ల బానిస బంధాల నుంచి ప్రజలను, రైతులను విముక్తి గావించారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత పాలకులు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేశారన్నారు. నాటి పోరాట యోధుల స్ఫూర్తితో నేడు బీసీలంతా ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నల్ల నరసింహులు స్ఫూర్తినిచ్చినటువంటి మార్గంలో మనం ప్రయాణం చేస్తూ బీసీలను చైతన్యం చేయగలిగినప్పుడే మనం ఆశించిన రాజ్యాధికారం సిద్ధిస్తుందన్నారు. కడవెండి గ్రామము గొప్ప వీరులకు జన్మనిచ్చిందని, ఆనాడు నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య వంటి ఎంతోమంది వీరులు భూమికోసం భుక్తి కోసం బానిస బంధాల విముక్తి కోసం వీరోచితంగా పోరాడారన్నారు. రేపటి తరం కోసం జాగృతం కావాలని అందుకు మనమంతా ఏకమై ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నల్లా నర్సింహ్మలు వారసురాలు అరుణ, ప్రొఫెసర్లు పన్నీరు రమేష్, వడ్డానం శ్రీనివాస్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, లయన్స్ క్లబ్ ప్రతినిధి కన్న పరుశరాములు, దొర్నం వెంకటేశ్వర్లు, దొడ్డి బిక్షపతి, బెల్లి సోమయ్య, కొత్తగట్టు మల్లన్న, కళాకారుడు ప్రభాకర్, బిట్ల రామచొక్కం, పెద్ది సోమయ్య, రవీందర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని గ్రామాలలో నేడు బీసీ రిజర్వేషన్ల మౌన దీక్ష

-జిల్లా బిసి జేఏసీ పిలుపు

కామారెడ్డి ,నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన బీసీ జేఏసీ బుధవారం సమావేశంలో బీసీ రిజర్వేషన్ల కోసం పల్లె నుండి పట్నం వరకు,గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.దానిలో భాగంగా గురువారం పూలే,అంబెద్కర్ విగ్రహాల ముందు బీసీల మౌన దీక్షలు చేపడుతున్నామని అన్నారు.బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా త్వరలో



మండల,నియోజకవర్గాల్లో ఉద్యమం బలోపేతం చేసే దిశగా కార్యాచరణని రూపొందిస్తున్నామని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం 9వ షెడ్యూల్ లో చట్టబద్ధంగా చేర్చే వరకు పోరాటాలు ఆగవన్నారు.లేదంటే గ్రామ స్థాయి నుండి అన్ని కుల సంఘాలు,ప్రజా సంఘాలని కలుపుకొని రోడ్ల మీదికి వచ్చి తెలంగాణ తరహాలో ఉద్యమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాప శివరాములు,నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,పండ్ల రాజు,సిద్ధిరాములు,మార్కంటి భూమన్న,వెంకట్ గౌడ్,సుదర్శన్,లలిత,మల్లన్న,గణేష్ నాయక్,సాయి కృష్ణ ,రాజయ్య,ఎల్లయ్య,రాజేందర్,దయాకర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల సంత నిధులతో నిర్మించిన గ్రంథాలయం గ్రామ యువత కు అంకితం

-జీడిపల్లి నరసింహారెడ్డి

కామారెడ్డి, నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంఫరీద్ పేట గ్రామంలో జీడి పల్లి లత నరసింహ రెడ్డి దంపతులు తమ కూతురు హారిక,తండ్రి మహబూబ రెడ్డి జ్ఞాపకార్థం తమ స్వంత నిధులు 20 లక్షలతో అత్యాధునిక హంగులతో అధునాతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించడం జరిగింది. బుధవారంగ్రామ ఉద్యోగులు,యువత, గ్రామప్రజల సమక్షంలో



గ్రంథాలయం ను గ్రామానికి అంకితం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ జీడి పల్లి లత నరసింహారెడ్డి దంపతులు తమ స్వంత నిధులతో నిర్మించడం ఆదర్శనీయం అని, గ్రంథాలయ నిర్మాణము చేయడము అంటే గ్రామాన్ని చైతన్యము వైపు పరుగులు పెట్టించడం కావున ఆ పుణ్య దంపతులకు గ్రామ ప్రజలు,ఉద్యోగులు,యువత తరపున కృతజ్ఞతలు ,ఈ గ్రామము మీకు ఎల్లవేళల రుణ పడి ఉంటుందని గ్రామ యువకులు విద్యార్థులు ఆయనను అభినందించారు.

# ఆధ్యాంతం శివమయం!అణువణువు పరమేశ్వరుని ప్రతిరూపం!!

నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మేకల మధుసూదన్ రెడ్డి గారు, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా నాల్గోవ రోజు మొదటగా దీపారాధనతో ప్రారంభమై, శ్రీవల్లి శ్రీదేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం భారత తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి గారు ప్రవచనా సూక్తులు, సనాతన ధర్మ గురించి నేటి పిల్లలకు పెద్దలు నేర్పించాల్సిన విద్యాబుద్ధులను వివరించారు. అదేవిధంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ



శ్రీ రామ శర్మ గారు అనుగ్రహభాషణం ద్వారా కార్తీక మాస దీపం గురించి వివరించి ఈ దీపోత్సవ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్రాభిషేకం, భస్మ లింగార్చన, అదేవిధంగా మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి. తదుపరి పిల్ల, పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కోర్టు జడ్జి బాల భాస్కర్ గారు వారి కుటుంబసభ్యులు,ఉప్పల్ గ్రామ పెద్దలు దుబ్బ నరసింహారెడ్డి గారు, మేకల శివారెడ్డి గారు, సల్ల రాజి రెడ్డి గారు, సల్ల వీరారెడ్డి గారు, షామీర్పేట్ ధర్మారెడ్డి గారు, కందికంటి అశోక్ కుమార్ గౌడ్ గారు, సిఐ భాస్కర్ గారు, ఎస్ఐ భాస్కర్ నాయక్ గారు, అదేవిధంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# యువతి యువకులే లక్ష్యంగా పెట్టుకొని గంజాయి సరఫరా

-అమ్మకం దార్లుకొత్త టెక్నాలజీ విని యోగం

కామారెడ్డి, నవంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంగా గంజాయి విక్రయాలు గత కొంతకాలంగాజోరుగా సాగుతున్నాయి. గంజాయి వాడకం పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకింది. యువతనే లక్ష్యంగా చేసుకున్న విక్రయదారులు సిగరెట్లలో నింపి విక్రయించడం అనే నయా ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు. రైల్వే మార్గం, జాతీయ రహదారి 44 వంటి మార్గాలు ఉండడం వల్ల కామారెడ్డి గంజాయి విక్రయాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుస్తోంది. పాన్ షాపులు, ఇతర కిరాణా షాపుల ద్వారా ఈ దందా గుట్టుగా సాగుతోంది. ముఖ్యంగా రెగ్యులర్ కస్టమర్లకే విక్రయిస్తున్నారు. గంజాయికి అలవాటు పడుతున్న యువత తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటుండగా, తల్లిదండ్రుల అజమాయిషీ లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. గంజాయి దందా జోరుగా సాగుతున్నా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి, ఈ అక్రమ వ్యాపారంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన గంజాయి వాసన నేడు పల్లెలకు పాకింది. యువతనే టార్గెట్‌గా చేసుకున్న గంజాయి విక్రయదారులు నయా ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. గతంలో గంజాయి ప్యాకెట్లుగా చేసి విక్రయించే వ్యాపారులు ప్రస్తుతం సిగరెట్లలోని పొగాకును తీసివేసి



అందులో గంజాయిని నింపి యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇతర మార్గాల్లో గంజాయిని విక్రయిస్తే దొరికిపోతున్నామనే భావనతో విక్రయదారులు నయా ట్రెండ్‌ను సెట్ చేసి ఫాలో అవుతున్నారు. దీంతో వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. పట్టణాల్లోని పాన్ షాపులే వీరి అడ్డాలుగా మారినట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# అంతర్రాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ భగ్నం



నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

మహారాష్ట్రలోని గాడ్చందూర్ నివాసి ఇమ్రాన్ బాబు షేక్, మరియు ఇచోడకు చెందిన మొహమ్మద్ జాకిర్ ఒక వ్యవస్థీకృత నేర రవాణా రాకెట్‌లో పాలుపంచుకున్నారు. వీరు ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామాల్లో పశువులను సేకరించి, మొహమ్మద్ ఇమ్రాన్‌కు చెందిన వాహనం ద్వారా అనంతపూర్ మీదుగా కొచ్చిన్‌లోని మహేంద్ర త్రిమూర్తి వద్దకు తరలిస్తారు. అక్కడ ఈ ఎద్దులను ఎక్కువ ధరకు విక్రయించేవారు. వారికి సఫాన్ హనీఫ్ సేథ్, అస్లాం, మరియు మెహబూబ్ అలీ ఖురేషి సహాయం చేసేవారు.

**సంఘటన వివరాలు**

ఇదే క్రమంలో, 03/11/2025 నాడు, మొహమ్మద్ జాకిర్ మరియు షేక్ ఇమ్రాన్ ఇచోడ మార్కెట్ నుండి 16 ఎద్దులను కొనుగోలు చేసి, అదనంగా 3 ఎద్దులను దొంగిలించారు. మొహమ్మద్ ఇమ్రాన్ వాహనంలో వాటిని కొచ్చిన్‌కు తరలిస్తుండగా, ముందస్తు సమాచారం ఆధారంగా వారిని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు.

**తదుపరి చర్యలు**

కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో పాలుపంచుకున్న 10 మందిలో 8 మందిని రిమాండ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎస్సై నేరడిగొండ

# సోమాజిగూడ కేటీఆర్ గారి రోడ్ షోకు భారీ స్పందన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 5 తెలంగాణ పత్రిక

సోమాజిగూడ కేటీఆర్ రోడ్ షో లో కేటీఆర్ కు కారు నమూనాను అందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ రోడ్షోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని కేటీఆర్ రోడ్డ షోకు స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన విషయాన్ని ప్రజలను అడ్డంగా మోసం చేసిన విషయాన్ని డిజిటల్ స్క్రీన్ ల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న విషయాన్ని ప్రజలు ప్రశంసిస్తు న్నారని కొనియాడారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్తున్నారని తెలిపారు.

# జగద్గిరిగుట్టలో నడిరోడ్డులో కత్తి దాడి కలకలం

-రక్తసిక్తమైన యువకుడు, భయాందోళనలో స్థానికులు!



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 5:

జగద్గిరిగుట్టలో బహిరంగ ప్రదేశంలో జరిగిన కత్తి దాడి ఒక్కసారిగా కలకలం రేపింది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద ఓ యువకుడిపై ఇద్దరు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో యువకుడు తీవ్రంగా గాయపడి రక్తపాతం జరిగింది. అక్కడున్న ప్రజలు భయంతో అల్లకల్లోలానికి గురై, వెంటనే గాయపడిన యువకుడిని సమీప ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన దుండగులు ఘటన అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. దాడి వెనుక కారణాలు ఇంకా తెలియరాలేదని, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్


# ఘనంగా శ్రీ లొంక వెంకట లక్ష్మీనరసింహస్వామి జాతర



భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 5:



భీమారం మండల కేంద్రంలో కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున శ్రీ లొంక వెంకట లక్ష్మీనరసింహస్వామి జాతర, కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కల్యాణ మహొత్సవానికి భీమారం గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదట స్వామి వారి కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించి అనంతరం భక్తులకు అన్న ప్రసాధ వితరణ చేశారు. ఇట్టి స్వామి వారి కల్యాణ మహొత్సవానికి ముఖ్య అతిధిగా వచ్చిన మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## లక్ష దీపాలతో ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుక గా బోధన్ శ్రీ మారుత మందిరము.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 5.



బోధన్ పట్టణంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ మారుతి మందిరము దేవస్థానంలో భక్తుల సందడి కనిపించింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం హారతి నిర్వహించగా, సింధూర వర్ణంతో స్వామివారి విగ్రహాన్ని పూలతో అలంకరించారు. అనంతరం భక్తులు స్వామివారి ప్రత్యేక దర్శనం పొందారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకటాక్షాలకు పాత్రులైనారు. ఆలయ నందు సాయంత్రం వేళలో నిర్వహించనున్న లక్ష దీపోత్సవ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణం కార్తిక దీపాలు కాంతి వెదజల్లుతూ వేడుకలు భక్తులు మరింత వైభవంగా కార్తీక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని ఆలయ నిర్వాహకులు, ప్రవీణ్ మహారాజు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో న్యాయం చేయాలని వృద్ధ దంపతుల వేడుకోలు

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 05, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సొంత చెల్లెలి కొడుకులు వృద్ధ దంపతులను పోషిస్తామని చెప్పి, రాజరాజేశ్వర జలాశయం ప్రాజెక్టులో ముంపునకు గురైన వారి ఇంటికి వచ్చిన రూ.7.50 లక్షల నష్టపరిహారాన్ని తీసుకున్నారు. అయితే, ఇప్పుడు వారిని పోషించకుండా, ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మని కొడుతూ హింసిస్తున్నారని కడుగుల రుక్కమ్మ-మల్లయ్య అనే వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో ఇంచార్జీ కలెక్టర్ ను కలిసి, నష్టపరిహారాన్ని ఇప్పించి, మేనల్లుళ్లపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## ఘనంగా జ్వాల తోరణం

నవంబర్,05 (తెలంగాణ పత్రిక):



చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ సాయిబు గౌరీశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం రాత్రి జ్వాలా తోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారిని అమ్మవారిని జ్వాల తోరణం ద్వారా ప్రదక్షిణ నిర్వహించి అనంతరం భక్తులకు ప్రవేశం కల్పించారు. అంతకుముందు కార్తీక్ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో కార్తీకదీపం ఘనంగా నిర్వహించారు పట్టణ పరిధిలో గల వందలాది మంది భక్తులు ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించారు.

# జన్నారంలో 'జనం ప్రెస్ క్లబ్'లో కార్తీక పౌర్ణమి వేడుకలు

**- గురునానక్ జయంతి స్మరణ, విలేకరుల సమస్యలపై చర్చ**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 5 :

జన్నారంలో బుధవారం రోజున కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా జన్నారంలోని 'జనం ప్రెస్ క్లబ్' కార్యాలయం ఆనందోత్సవాలతో నిండిపోయింది. ఈ పవిత్రమైన రోజును పురస్కరించుకుని క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిక్కు మత స్థాపకులు గురునానక్ దేవ్ జీ జయంతిని (గురు పురబ్) భక్తి శ్రద్ధలతో గుర్తు చేసుకున్నారు. కార్తీక పౌర్ణమి మరియు గురునానక్ జయంతి పండుగల సందర్భంగా క్లబ సభ్యులందరూ ఒకచోట సమావేశమై, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్



కార్యాలయాన్ని అందంగా అలంకరించారు. విలేకరుల సమస్యలపై చర్చ పండుగ కార్యక్రమాల అనంతరం, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలపై క్లబ్ సభ్యులు ముఖ్యంగా చర్చించారు. క్షేత్ర స్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వృత్తిపరమైన సవాళ్లు, క్లబ్ ద్వారా పరిష్కరించాల్సిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విలేకరుల సంక్షేమం కోసం, వారి భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై క్లబ్ ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. ఈ చర్చలో సభ్యులందరూ చురుకుగా పాల్గొని, సంఘీభావాన్ని తెలిపారు. సభ్యుడు శరత్ జన్మదిన సంబరాలు అనంతరం, 'జనం ప్రెస్ క్లబ్' సభ్యుడు శరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ సభ్యుడు శరత్ జనం ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు శరత్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పండుగ వాతావరణంలో విలేకరుల సమస్యలపై చర్చించడం, ఆపై సభ్యుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల క్లబ్ సభ్యులందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.

# అకాల వర్షంతో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్లో తడిసిన వరి ధాన్యం






**- రైతుల కష్టాలు మరింత పెరిగాయి**

వనపర్తి జిల్లా, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు పట్టణ కేంద్రంలో అకాల వర్షం కారణంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు నిల్వ చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. కష్టపడి పండించిన పంటను అమ్మే సమయానికి వర్షం పడటంతో రైతుల ముఖాలపై ఆందోళన స్పష్టంగా కనిపించింది. భారీ వర్షాలతో మార్కెట్ యార్డ్‌లో వరి సంచులు తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో రైతులు స్వయంగా ప్లాస్టిక్ షీట్లు, తాత్కాలిక కవర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. రైతులు మాట్లాడుతూ ‚ "ఎన్ని కష్టాలు పడి పంట పండించామో, ఇప్పుడు మార్కెట్‌లోనే తడిసి పోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండబెట్టే సదుపాయాలు కల్పించాలి, లేకపోతే మాకు భారీ నష్టం వాటిల్లుతుంది" అని వాపోయారు. మార్కెట్ యార్డ్ అధికారులు కూడా పరిస్థితిని సమీక్షించి తాత్కాలికంగా వరి సంచులపై కవర్లు వేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే వర్షం కొనసాగితే మరింత నష్టం జరగొచ్చని రైతులు భయపడుతున్నారు. రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటూ తడిసిన ధాన్యానికి మద్దతు ధరను యథాతథంగా ఇవ్వాలని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్ల ఇక్కట్లు

**-ప్రవేశాల సమయంలో విద్యా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి**

**-విద్యార్థులకు అప్పటికప్పుడు బర్త్ సర్టిఫికెట్లు పాఠశాలల్లోనే అందించాలి.**

**-పాఠశాలల్లోనే ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,05 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక మండల పరిషత్ అలాగే ఉన్నత పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్ల ఇక్కట్లు తప్పడం లేదు.పాఠశాలలో ప్రవేశాలు పొందే సమయంలో విద్యార్థులు ఏ తరగతికి అర్హులో గుర్తించకుండా నే ప్రవేశాల సంఖ్య ఎక్కువగా చూపడానికే... పాఠశాలల యాజమాన్యాలు చొరవ చూపుతున్నారు.ఆ తర్వాత విద్యార్థులు పై తరగతులకు వెళ్లే సమయంలో పుట్టిన తేదీ వివరాలు వివిధ జిల్లాల విద్యాశాఖ సంబంధించిన వెబ్సైట్ లో నమోదు చేసే సమయంలో ఆన్లైన్లో సమాంతర తరగతి వయసుకు సరిపోలకపోవడంతో బర్త్ సర్టిఫికేట్ తీసుకుని ఆధార్ అప్డేట్ చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి విద్యా సంస్థల యాజమాన్యాలు అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నాయి.అప్పటికే ఆధార్ కార్డులు పొందిన విద్యార్థులు ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్చడానికి ఆధార్ కేంద్రాలకు వెళ్తే తప్పనిసరిగా బర్త్ సర్టిఫికేట్ కావాలని ఆధార్ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారని కొత్తగా బర్త్ సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రంలో దరఖాస్తులు చేస్తే బర్త్ సర్టిఫికేట్ రావడానికి సుమారు రెండు నెలల సమయం పడుతోందని...... తల్లిదండ్రులు చెబుతున్నారు.

**ప్రవేశాల సమయంలో విద్యా సంస్థలు విద్యార్థుల బర్త్ సర్టిఫికెట్ల పరిశీలన చేస్తున్నారా....**

విద్యా సంవత్సరం మొదట్లో ఆర్భాటంగా విద్యార్థుల ప్రవేశాలు చేపడుతున్న విద్యా సంస్థల యాజమాన్యాలు ఆధార్ కార్డులో పుట్టిన తేదీ ప్రకారం ఏదో ఒక తరగతిలో చేర్చుకోవడం జరిగిందని ఆ తర్వాత విద్యార్థులను పై తరగతులకు పంపే సమయంలో పుట్టిన తేదీ సరిపోలక పోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే ఉపకార వేతనాలకు అలాగే గురుకులాల నవోదయ తదితర ప్రవేశ పరీక్షలకు సమయంలో ప్రతిభ ఉన్నా.. అర్హత కోల్పోతున్నారు.ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు ఫీజులు చెల్లించే సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి ?**

ఇక నుండి విద్యా సంవత్సరం మొదటి నుండి ప్రవేశాలు పొందుతున్న విద్యార్థుల పుట్టిన తేదీ వివరాలు ఆధార్ కార్డు తదితర వివరాలను విద్యా సంస్థల యాజమాన్యాలు సరి చూసుకోవాలి.కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు మీసేవ కేంద్రాల్లో నిర్వాహకుల సూచనల మేరకు ఆన్లైన్లో బర్త్ సర్టిఫికేట్ ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి.ప్రస్తుతం పై తరగతులకు వెళ్లే విద్యార్థులకు బర్త్ సర్టిఫికేట్ ముందుగా తీసుకోలేక ఇక్కట్లు పడుతున్న విద్యార్థులకు అధికారులు అప్పటికప్పుడు సర్టిఫికెట్లు మంజూరు చేయాల్సి ఉంది.

# ఉపాధ్యాయుడు ప్రసాద్ సేవలు ఆదర్శనీయం

**-పదవీ విరమణ సందర్భంగా ప్రసాద్ కు ఘన సన్మానం**

**-ప్రసాద్ మాస్టారుకు జ్ఞాపికను అందించిన అనిల్, ఈశ్వరమ్మ దంపతులు**

నవంబర్,05 (తెలంగాణ పత్రిక):

పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు ప్రసాద్ సేవలు ఆదర్శనీయమని అల్లూరి సీతారామరాజు జిల్లా సర్వశిక్షాభియాన్ ఉద్యోగుల విభాగం సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుడు మండి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి ముంచంగిపుట్టు మండల పరిధిలో గల బాబుశాల పంచాయతీ మొండిగుమ్మ ఏం పి పి ఎస్ పాఠశాల(98డి ఎస్సీ) ఎంటిఎస్ ఉపాధ్యాయుడు ఎం.ఎస్ ప్రసాద్ పదవి విరమణ చేసిన సందర్భంగా సహచర ఉపాధ్యాయుల బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ మాట్లాడుతూ ప్రసాద్ మాస్టర్ సేవలను కొనియాడారు. రెండున్నరేళ్లుగా



వృత్తి పరంగా ఎటువంటి చెడ్డ పేరు లేకుండా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసరని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఒక్కరు పదవి విరమణ చేయడం సహజంగా వస్తుందన్నారు. పదవి విరమణ చేసి తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అనిల్-ఈశ్వరమ్మ దంపతులు ప్రసాద్ కు శాలువ కప్పి చిరు కానుకను బహుకరించారు.



అనంతరం ఎంటిఎస్ ఉపాధ్యాయుల బృందం తరుపున పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయిని గ్లోరీ జ్ఞాపికను అందజేసారు.బి.వి రమణారావు,దొగ్గ ఈశ్వరరావు, కొల్లి అబద్దం, శ్యాం,వరహానరసింహం, చంద్రశేఖర్ రెడ్డి,గెడ్డయ్య ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఏంటీఎస్ ఉపాధ్యాయులు వి. రమణ, ఎస్. కనకరాజు, సామ్సన్, రమ్య, బి. వి. రామారావు, గ్లోరీ, దొగ్గ ఈశ్వరరావు, కొల్లి అబద్దం, శ్యాం, వరహానరసింహం, చంద్రశేఖర్ రెడ్డి,గెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.